

ఇక ఆలయాలకు **ట్రస్టు బోర్డులు** 6

- దరఖాస్తులు ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ జారీ
- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 16 దేవాలయాలకు ధర్మకర్తల మండళ్లు

కూటమి ప్రభుత్వంలో చేనేత రంగానికి జవసత్వాలు

- చేనేత దినోత్సవంలో మంత్రి సుభాష్
- హాజరైన కలెక్టర్ మహేష్‌కుమార్

ద్రాక్షారామ, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలో చేనేత రంగానికి జవసత్వాలు వచ్చాయని, తద్వారా ఈరంగానికి పూర్వవైభవం తీసుకొచ్చేలా ప్రయత్నిస్తున్నామని మంత్రి సుభాష్ అన్నారు. రామచంద్రపురం మండలం ఆదివారపుపేటలో 11వ జాతీయ చేనేత దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహిం చగా కలెక్టర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చేనేత రంగానికి జవసత్వాలు నింపేందుకు సీఎం చంద్రబాబు మగ్గానికి 200 యూనిట్లు, మరమగ్గానికి 500 యూనిట్లు విద్యుత్ రాయతీ ఇచ్చారన్నారు. త్రిఫ్ట్ రుణాల మంజూరు, ఆప్కో ద్వారా విక్రయాల పునరుద్ధరణకు చర్యలు చేపట్టారన్నారు. చేనేత వస్త్రాలపై 5శాతం జీఎస్టీ మినహాయింపు ఇవ్వడంతో జిల్లాలో రూ.60లక్షల మేర లబ్ధిచేకూరుతుందన్నారు. ఈనెల 16న చేనేత శాఖా మంత్రి సమక్షంలో జరిగే సమావేశంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అద్దంపల్లి, ఆదివారపుపేట గ్రామాలకు చెందిన చేనేత కార్మికులను తాను దత్తత తీసుకుంటానని మంత్రి ప్రకటించారు. జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్ మాట్లాడుతూ చేనేత పరిశ్రమ తక్కువ పెట్టుబడి, స్వల్పశక్తి వినియోగం, మార్పులకు అనుగుణంగా డిజైన్లు మార్చడం వంటి సానుకూల అంశాలతో చేనేత కార్మికులు జీవనోపాధి మెరుగుపర్చుకోవాలన్నారు. మన మూలాలను వెతుక్కుంటూ ఆరోగ్యకర చేనేత వస్త్రాలను ధరిస్తూ నేతన్నకు బాసటగా నిలవాలన్నారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి సుభాష్, కలెక్టర్ నివాళిఅర్పించారు. అనంతరం మగ్గాల యూనిట్లు పరిశీలించారు. కార్యక్రమంలో 90మంది నేత కార్మికులకు మంజూరైన రూ.45లక్షల ముద్ర రుణాలను వారు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఆర్డీవో దేవరకొండ అఖిల, చేనేత జౌళిశాఖ ప్రాంతీయ సంచాలకులు ధనుంజయరావు, ఏడీ పెద్దిరాజు, తహసీల్దార్ మృత్యుంజయరావు, ఎంపీడీవో పద్మజ్యోతి, కూటమి నాయకులు వాసంశెట్టి సత్యం, సహకార సంఘాల కార్యదర్శులు, డీవోలు, చేనేత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.




చేనేత కార్మికులకు ముద్ర రుణాల చెక్కు అందచేస్తున్న మంత్రి సుభాష్, కలెక్టర్ మహేష్

పట్టాదారు.. పాస్!



మళ్లీ మంచి రోజులు..



జగన్ బొమ్మతో జారీ చేసిన పాస్‌బుక్‌లను నిలిపివేసి ఆంధ్రప్రదేశ్ రాజముద్రతో కొత్త బుక్‌లను ప్రభుత్వం సిద్ధం చేసింది. వీటిని ఆగస్టు 15న రీసర్వే పూర్తయిన గ్రామాల్లో పంపిణీ చేయబోతోంది. ఇప్పటికే ఇవన్నీ ఆయా జిల్లా కలెక్టర్ కార్యాలయాలకు చేరుకున్నాయి. కాకినాడ జిల్లాకు మొత్తం 1.47 లక్షలు, కోనసీమ 1.02 లక్షలు, తూర్పుగోదావరి జిల్లాకు 95 వేల వరకు వచ్చాయి. వీటిని ఆయా మండలాలకు తరలించి రైతులకు పంపిణీ చేయనున్నారు. ఒక రకంగా చెప్పాలంటే అనేక ఏళ్ల తర్వాత మళ్లీ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తళతళలాడే పాస్‌బుక్‌లు రైతులకు అందబోతున్నాయి. ఈ పాస్ బుక్‌లపై క్యూఆర్‌కోడ్‌తోపాటు ఆధార్ నెంబరు ఉంటుంది. దీని ఆధారంగా ప్రతి యజ మాని తమ సొంత భూమి వివరాలు తెలుసు కునే వెసులు బాటును ప్రభుత్వం కల్పించింది. మరో పక్క పంపిణీ చేసిన పాస్ పుస్తకాల్లో తప్పులుంటే వెనక్కు తీసుకుని మళ్లీ కొత్తవి జారీ చేయనున్నారు. కొత్త పాస్‌బుక్‌లతో భూ య జమానుల సమస్యలు తీరనున్నాయి.

ఆగస్టు 15 నుంచి కొత్త పాస్‌బుక్‌లు

- ఉమ్మడి జిల్లాలో పంపిణీకి శ్రీకారం
- 3.44 లక్షల పాస్ పుస్తకాలు రాక
- గతంలో జగన్ బొమ్మతో జారీ
- రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత
- కూటమి ప్రభుత్వానికి ఫిర్యాదులు
- మళ్లీ రాజముద్రతో పాస్‌బుక్‌లు
- నేడో రేపో రైతులకు అందజేత

(కాకినాడ,ఆంధ్రజ్యోతి)

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 15 నుంచి రైతులకు కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీకి రంగం సిద్ధమవుతోంది. భూసర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు కొత్త పాస్ పుస్తకాలను అధికారులు అందించనున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్ బొమ్మతో రైతులకు పాస్ పుస్తకాలు అరకొరగా ఇవ్వడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో వీటి పంపిణీకి బ్రేక్ పడింది.ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు మునుపటిలా ఆంధ్రప్రదేశ్ రాజ ముద్రతో కొత్త పాస్‌పుస్తకాల జారీకి రెవెన్యూ శాఖ నిర్ణయించింది. ఎట్టకేలకు ఇవన్నీ జిల్లాలకు చేరుకున్నాయి. ఆగస్టు 15న వీటిని రీసర్వే పూర్తి చేసుకున్న గ్రామాల్లో పంపిణీ చేయనున్నారు.

నేటికీ 1920 నాటి లెక్కలే..

ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ,ప్రైవేటు భూముల సర్వే 1920లో జరిగింది. దీని ప్రకారమే 2022 వరకు భూ లావాదేవీలు జరిగాయి.వాస్తవానికి 1920లో జరిగిన భూసర్వే 30 ఏళ్ల పాటు మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలి.ఆ తర్వాత మళ్లీ భూ రీసర్వే జరగాలి. కానీ అనేక కారణాలతో సర్వే జరగలేదు. దీంతో ప్రభుత్వ, ప్రైవేటు భూమి ఏదైనా సరే వివాదం తలెత్తితే 1920 నాటి రీ సర్వే రిజిస్టర్ (ఆర్ఎస్ఆర్) మాత్రమే రెవెన్యూ శాఖకు ప్రామాణికంగా మారింది. ఈ వందేళ్లలో అనేక మార్పులు వచ్చాయి. కానీ ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం వందేళ్ల కిందట స్థితిగతుల ప్రకారమే కొనసాగుతున్నాయి.మరో పక్క ఎక్కడైనా వందెకరాల భూమి ఉంటే దానికి ఏకమొత్తంగా ఒకే సర్వే నెంబర్ మాత్రమే కొనసాగుతోంది. ఈ సర్వే నెంబర్‌లో యాభై,అరవై మందికి భూమి ఉంటుంది. వీరు క్రయవిక్రయాలు జరిపితే ఒకే సర్వే నెంబరే అందరికీ ప్రామాణికంగా కొనసాగుతోంది. దీని వల్ల అనేక భూ వివాదాలు తలెత్తుతున్నాయి.

40 వేల మంది విజ్ఞప్తులు..

గత వైసీపీ ప్రభుత్వంలో రెవెన్యూ శాఖ అస్తవ్యస్తంగా మారింది. రైతుల భూములు కొనుగోలు చేసి ఏళ్లు దాటినా పాస్ బుక్‌లు అరకొరగా ఇచ్చారు. వాస్తవానికి ఇవి ఉంటేనే భూముల క్రయవిక్రయాలు సాగుతాయి. రైతులకు రుణాలు వస్తాయి.కానీ జగన్ సర్కారు అప్పట్లో ఇదేదీ పట్టించుకోలేదు. పాస్ పుస్తకాల కోసం తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ రైతులు కాళ్లరిగేలా తిరిగినా ఖాతరు చేయలేదు. అదే సమయంలో అప్పటి ప్రభుత్వం కొత్తగా 2022 సమగ్ర భూ సర్వే చేపట్టి అరాచకం సృష్టించింది. దీనిపై ఉమ్మడి జిల్లావ్యాప్తంగా విసిగెత్తిపోయిన 40 వేల మందికిపైగా బాధితులు న్యాయం చేయాలంటూ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తులు అందించారు. వీటిపై ప్రభుత్వం దృష్టి సారించి గ్రామాల వారీగా బాధితుల సమస్యలు వింటూ తిరిగి రీసర్వే చేపట్టింది. రీసర్వేలో సంబంధిత భూయజమానులకు ముందే సమాచారం ఇచ్చి సర్వే చేపట్టారు.ఇలా ఉమ్మడి జిల్లాలో 600 గ్రామాల్లో సమస్యలు చాలా వరకు పరిష్కరించారు.

600 గ్రామాల్లో అస్తవ్యస్తం..

గత వైసీపీ ప్రభుత్వం సమగ్ర భూ సర్వే చేయ డానికి కసరత్తు జరిపింది. ఒక్కో సర్వే నెంబర్‌లో ఎంత మందికి భూములున్నాయనేది గుర్తించి ఆ సర్వే నెంబర్‌లో ఉన్న వారందరికి కొత్తగా సబ్‌డివిజన్ చేసి ప్రతి ఒక్కరికి ఉమ్మడిగా ఇంత కాలంగా ఉన్న సర్వే నెంబర్ స్థానంలో సబ్‌డివిజన్ సర్వే నెంబర్ కొత్తగా కేటాయించాలని నిర్ణయించింది. కానీ ఆచరణలో అప్పటి ప్రభుత్వం విఫలమైంది. సర్వేను వేగంగా పూర్తి చేయాలని ఒత్తిళ్లు తేవడంతో ఈ ప్రక్రియను రెవెన్యూ,సర్వేశాఖ అధికారులు అస్తవ్యస్తంగా మార్చేశారు.ఉమ్మడి జిల్లాలో ఆరు వందలకుపైగా గ్రామాల్లో రీసర్వే పూర్తి చేశారు. కాకినాడ జిల్లా 15 మండలాల పరిధిలో 269 గ్రామాలు, తూర్పుగోదావరి జిల్లా 19 మండలాల్లోని 190 గ్రామాలు, కోనసీమ జిల్లాలో 150కిపైగా గ్రామాల్లో సర్వే చేశారు. భూయజమానులు లేకపోయినా పక్క స్థలాల యజమానులను అడిగి రీ సర్వే కానిచ్చేశారు. దీంతో వేలాది మంది భూముల విస్తీర్ణం చాలా వరకు తగ్గిపోయింది. మరి కొందరి విస్తీర్ణం అమాంతం పెరిగిపోయింది. రీసర్వే తప్పులతో భూయజమానుల పేర్లు సైతం మారిపోయాయి. వీటిని సరిచేయాలని వేలాదిగా బాధితులు కాళ్లరిగేలా తిరిగినా ప్రభుత్వం పరిష్కరించలేదు. సర్వే పూర్తయిన గ్రామాల్లో సొంత ప్రచారం కోసం జగన్ బొమ్మతో పాస్‌బుక్‌ల జారీకి అధికారులు ప్రయత్నించారు. ఇది తీవ్ర విమర్శలపాలైంది.



మార్కెట్లకు.. వరలక్ష్మివ్రత శోభ

- వ్రతరూపులు, పూజాసామాగ్రి కొనుగోలుదారులతో కిటకిట
- భక్తజన సంద్రమైన రహదారులు

అమలాపురం రూరల్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): మహిళలు అత్యంత పవిత్రంగా భావించి భక్తి, శ్రద్ధలతో పూజలు నిర్వహించే శ్రావణమాసంలోని వరలక్ష్మి వ్రతానికి విశేష ప్రాధాన్యం ఉంది. ఈ పూజలకోసం అవసరమైనరూపులు, నూతనవస్త్రాలు, పండ్లు,పుష్పాలు, పూజాసామాగ్రి కొనుగోలుకు ప్రజలంతా తరలిరావడంతో మార్కెట్లు జనసంద్రంగా మారాయి. దుకాణాలు కిక్కిరిసిపోయాయి.



మండపేట మార్కెట్‌లో పూలు కొనుగోలు చేస్తున్న మహిళలు

మార్కెట్లు కిటకిట

జిల్లాలోని మార్కెట్లకు గురువారం వరలక్ష్మి వ్రత శోభ చేకూరింది. వరలక్ష్మి వ్రతం, శ్రావణ శుక్రవారం నోము ఆచరించే మహిళలతోపాటు శుక్రవారం ప్రజలు భారీగా తరలిరావడంతో రహదారులన్నీ జనసమర్థంగా మారాయి. అమలాపురం పట్ట ణంలోని మార్కెట్లు గురువారం జనంతో కిటకిటలాడాయి. అమలాపురంతోపాటు మండపేట, రావులపాలెం, రామచంద్రపురం, ముమ్మిడివరం తదితర ప్రాంతాల్లోని మార్కెట్లకు ప్రజలు పోటెత్తారు. పండ్లు, పూలు, ఇతర వస్తువులను కొనుగోలు చేశారు. వరలక్ష్మి వ్రతానికి సంబంధించి పూజాసామాగ్రి, పండ్లు, పువ్వులు, అమ్మవార్ల ఫొటోలు, ఇతర సామాన్లు విక్రయించేందుకు ఎక్కడికక్కడ ప్రత్యేక దుకా ణాలు వెలిశాయి. కొత్త చీరలు, జాకెట్లు కొనుగోలుకు వస్త్రదుకాణాలకు తరలివచ్చారు.

అమ్మో బంగారం రూపే..

వ్రతంలో బంగారం లేదా వెండి లేదా రాగితో చేసిన వరలక్ష్మి రూపు ఉంచి పూజ చేస్తే మంచి జరుగుతుందన్నది నమ్మకం. ప్రతిఏటా మహిళలు రూపుల కొనుగోలుకు భారీగా తరలివస్తారు. దీంతో బంగారు దుకాణాలు కిటకిటలాడుతూ కనిపిస్తాయి. గతంతో పోల్చుకుంటే ఈసారి రద్దీ కొంతమేర తక్కువగా కనిపించింది. బంగారం 10గ్రాముల ధర లక్ష రూపాయిలు దాటడంతో రూపుకొనేవారు ఆలోచించాల్సిన పరిస్థితి కనిపించింది. గతంలో రూ.500కే బంగారు వరలక్ష్మి రూపు వచ్చేది. ఈ ఏడాది కనీస ధర రూ.1800నుంచి రూ.2000 వరకూ ఉంది. ఇంత సొమ్ము పెట్టి కొనలేని వారు వెండి రూపులు కొనుగోలుకు మొగ్గుచూపారు.

మండిన ధరలు

పూజా సామాగ్రి ధరలకు రెక్కలొచాయి. పూల ధరలు రుసరుసలాడితే.. పండ్ల ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తులో ఉన్నాయి. యాపిల్, బత్తాలు అయితే కొనలేని పరిస్థితి. యాపిల్ పండ్లు ఓ మాదిరి సైజు రెండు కాయలు రూ.100కు విక్రయించారంటే ధరలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. చామంతి, గులాబీ, ఇతర పూలు కూడా పువ్వు రూ.పదికిపైగా విక్రయించారు. కొబ్బరికాయ ధర రూ.40, మామిడాకుల పత్రి ధర పెంచేశారు.

పవన్‌కల్యాణ్‌ను విమర్శించే స్థాయి ఎవరికీ లేదు

- ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ.. ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్‌కు వార్నింగ్



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

పి.గన్నవరం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): 'ఏమనాకున్నావ్ అసలు.. పవన్ కళ్యాణ్‌గారు సంగం తేంటో ఒక్కసారి ఆలోచించు.. ఆయన్ను మనం ఆ విధంగా మాట్లాడడానికి మనస్థాయి ఏంటి.. ప్రైమ్ మినిస్టర్ అందరినీ విడిచిపెట్టి ఆయన్నే పిలుస్తారు. ఈ రాష్ట్రానికి ఏనిధులు కావాలన్నా ఆయన పేరు చెబితే ఇస్తున్నారు. ఒక్కసారి ఆలోచించు తప్పు.. ఇకపై ఎప్పుడూ అలా మా ట్లాడొద్దు..' అని ఫోన్‌లో పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ వైసీపీ ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్‌కు వార్నింగ్ ఇచ్చారు. అటు వైపు అన్న అన్న అంటూ ఎమ్మెల్సీ ఫోన్‌లైన్ కట్ చేశారు.

అసలు ఏం జరిగిందంటే..

అల్లవరం మండలం బోడసుకుర్రులో బుధవారం జరిగిన బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ మాట్లాడుతూ 'డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ మాట్లాడితే 15ఏళ్లు కాదు.. 30ఏళ్లు అంటూ చంద్రబాబునాయుడుకు పాలేరుగానే ఉంటానంటున్నారు తప్ప సీఎంకావాలని కోరుకోవడం లేదు' అని వ్యాఖ్యానించారు. దీంతో ఎమ్మెల్యే గిడ్డి గురువారం ఎమ్మెల్సీకి ఫోన్ చేసి పవన్‌కళ్యాణ్‌పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. తమ నాయకుడిని విమర్శించే సమయంలో ముందు వెనుక ఆలోచించాలని వైసీపీ నాయకులను హెచ్చరిస్తున్నట్లు ప్రకటించారు. సమావేశంలో సాధనాల శ్రీవెంకట సత్యనారాయణ, అన్నాబత్తుల హనుమాన్, ఆది మూలం సూరయ్య కాపు, అల్లాడ రవి పాల్గొన్నారు.

ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభం

ద్రాక్షారామ,ఆగస్టు7(ఆంధ్రజ్యోతి):ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో మూడురోజులపాటు నిర్వహించనున్న పవిత్రోత్సవాలు గురువారం ప్రారంభించారు. గురువారం నుంచి శనివారం వరకు పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. గురువారం ఉదయం 9.15 గంటలకు పూజాదికాలు నిర్వహించారు. మూడురోజులపాటు త్రయహార్ణిక దీక్షతో పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. శనివారం పూర్ణాహుతితో కార్యక్రమం ముగుస్తుంది. కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

అంతర్వేదిలో ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని పూజలు



ఏపీటీడీసీ చైర్మన్‌కి స్వామి చిత్రపటాన్ని అందిస్తున్న సూపరింటెండెంట్ సారథి

అంతర్వేది, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): అంతర్వేదిలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ కుటుంబ సమేతంగా విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు,అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం వేదపండితులతో వేదమహాశ్వీచనం అందించారు. స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాన్ని సూపరింటెండెంట్ విజయసారధి అందించారు.

ఆ రెండు చోట్ల.. జాప్యం!



- జనసేన రెండు నియోజకవర్గాల్లో సొసైటీల త్రిసభ్య కమిటీ నియామకం ఎప్పుడో?
- రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాల్లో పెండింగ్‌లో 51 సొసైటీల పాలకవర్గాలు
- నియామకానికి తుది రూపం ఇచ్చిన జనసేన ఎమ్మెల్యేలు
- త్వరలోనే పాలకవర్గాల నియామక ఉత్తర్వులు
- ప్రస్తుతం పర్సన్ ఇన్‌చార్జ్‌లు ఏలుబడిలో సొసైటీలు

అమలాపురం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): జనసేన ప్రాతినిధ్యం వహిస్తున్న రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సొసైటీ త్రిసభ్య కమిటీల నియమాల్లో జాప్యం జరుగుతోంది. జనసేనతో పాటు టీడీపీ వర్గీయుల్లో ఈ పరిణామాలు ఒకింత అసహనానికి కారణమవుతున్నాయి.

సమన్వయ లోపమే కారణమా?

సొసైటీ త్రిసభ్య కమిటీల నియమకాల్లో సాంకేతికపరమైన సమస్యలతోపాటు కమిటీల ఏర్పాటులో రెండు పార్టీల మధ్య సమన్వయ లోపాలే ఈ జాప్యాలకు కారణంగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ రెండు నియోజకవర్గాల పరిధిలో ఉన్న 51 సొసైటీలకు ప్రభుత్వం ఇటీవల కార్యదర్శులనే పర్సన్ ఇన్‌చార్జ్‌లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని జనసేన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ప్రాతినిధ్యం వహించిన పి.గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంతోపాటు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దేవ వరప్రసాద్ ప్రాతినిధ్యం వహించిన రాజోలు అసెంబ్లీ నియోజకవర్గంలో సొసైటీ త్రిసభ్య కమిటీల నియమాకానికి ఎట్టకేలకు ప్రతిపాదనలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ఆమోదం కోసం పంపించారు. వాటిలో పి.గన్నవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో 25, రాజోలు నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో 26 వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలు ఉన్నాయి.

రెండు, మూడు రోజుల్లో ఉత్తర్వులు

జిల్లాలో టీడీపీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించే అన్ని నియోకజవర్గాల్లోని సొసైటీ పాలకవర్గాలను నియమించి నెల రోజుల లోపు కావస్తోంది. రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాల్లోని సొసైటీ త్రిసభ్య కమిటీల ఎంపికలో కొన్ని ఇబ్బందులు తలెత్తాయి. రాజోలు నియోజకవర్గం ప్రాంతంలో అయితే కొన్ని సొసైటీలకు పేర్లు సిఫార్సు చేసిన జాబితాలో ఉన్న వారికి జనసేన పార్టీలో సభ్యత్వం లేక పార్టీ తిరస్కరించినట్లు తెలిసింది. ఇక పి.గన్నవరం నియోజకవర్గంలో ఉన్న 25 సొసైటీల్లో 5 సొసైటీలు మినహా మిగిలిన 20 సొసైటీల్లో టీడీపీకి 50శాతం, జనసేనకు 50శాతం చొప్పున పదవుల పందేరానికి పేర్లు సిఫార్సు చేసినట్లు సమాచారం. పి.గన్నవరం నియోజకవర్గంలో కొన్ని రోజుల్లోనే సొసైటీలన్నింటికీ పాలకవర్గాలను నియమించడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయని జనసేన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తెలిపారు. రెండు, మూడు రోజుల్లో ఉత్తర్వులు వెలువడతాయన్నారు. కాగా, గన్నవరం నియోజకవర్గ పరిధిలో మామిడికుదురు మండలంలోని అప్పనపల్లి, పాశర్లపూడిలంక, పి.గన్నవరం మండల పరిధిలోని నాగుల్లంక, అంబాజీపేట మండల పరిధిలోని ముక్కామల, అయినవిల్లి మండల పరిధిలోని సిరిపల్లి సొసైటీల్లో నియామకాలకు కొంత జాప్యం జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

జనసేన వర్గీయుల్లో అసహనం

ఇక రాష్ట్ర ప్రభుత్వం నుంచి సొసైటీలకు వచ్చిన 18 అంశాలతో కూడిన వివరాలను క్లియర్ చేసి పంపించారని, దీంతో ఉత్తర్వులు వెలువడ్డానికి మార్గం సుగమమైందని జనసేన నాయకులు ప్రకటిస్తున్నారు. ఉమ్మడిజిల్లావ్యాప్తంగా టీడీపీ ఎమ్మెల్యే ఉన్న చోట్ల నియామక ప్రక్రియ పూర్తయినప్పటికీ జనసేన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించే చోట్లే జాప్యం జరగడంతో జనసేన వర్గీయుల్లో అసహనం వ్యక్తమవుతోంది. జిల్లాలో జనసేనకు జిల్లా నాయకత్వాలు నియామకం చేయకపోవడంవల్లే ఇటువంటి సమస్యలు ఉత్పన్నం కావడానికి కారణమవుతున్నాయని ఆ పార్టీ వర్గాలు ప్రకటిస్తున్నాయి.

టిడ్కో గృహసముదాయాల్లో.. సమస్యలు పరిష్కరించండి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): అల్లవరం మండలం బోడసకుర్రులోని టిడ్కో గృహనిర్మాణాల సముదాయంలో నివాసితులకు కావాల్సిన కనీస వసతులను కల్పించాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అమలాపురం మున్సిపల్ అధికారులు, టిడ్కో అధికారులతో గురువారం సమావేశాన్ని నిర్వహించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. తాగునీటి కోసం సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని మురుగునీరు దిగేందుకు డ్రైన్లు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ లోఓల్టేజీ సమస్యలు పరిష్కరించాలని, దగ్గర్లో బరియల గ్రౌండ్ ఏర్పాటు చేసేలా కలెక్టర్ సూచించారు. వివిధ వార్డులను టిడ్కో ఇళ్లకు వచ్చిన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అక్కడే అందించేలా ఏర్పాట్లు సరిహద్దు గోడ నిర్మాణం వంటి అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. తాగునీటికోసం పక్కనే ఉన్న పంటకాలువ నుం చి పైపులైన్‌ద్వారా ఓహెచ్ఆర్‌కు పంపింగ్ చేసి మైక్రో ఫిల్టర్‌ఏర్పాటు ద్వారా నీటి సరఫరా చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటినుంచి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు బోడసకుర్రు గ్రామానికి మ్యాపింగ్ చేస్తు అక్కడే వాటిని లబ్ధిదారులకు అందేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సరిహద్దు గోడను నిర్మించి ఆక్రమణలకు అడ్డుకట్ట వేయడంతోపాటు విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేపట్టేలా కమిషనర్‌ను ఆదేశించారు. బరియల గ్రౌండ్ ఏర్పాటుకు ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేసి ప్రతిపాదన పంపించాలని సూచించారు. డీఆర్వో కె.మాధవి, మున్సిపల్ కమిషనరు వి.నిర్మలకుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కృష్ణారెడ్డి, టిడ్కో ఎఈ మోహనరావు, మున్సిపల్ డీఈ సత్యనారాయణ, డీపీవో రాణిసంయుక్త, ఏఈ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



పిఠాపురం పాదగయ క్షేత్రం

ఇక ఆలయాలకు.. ట్రస్టు బోర్డులు

పిఠాపురం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత నామినేషన్ల పదవుల భర్తీ కొనసాగుతోంది. ఎప్పటినుంచే ఎదురుచూస్తున్న ప్రముఖ ఆలయాలకు ట్రస్టుబోర్డుల నియామకం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం గురువారం నోటిఫికేషన్ల జారీకి జీవో విడుదల చేసింది. ఆయా ఆలయాలకు నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుంచి 20 రోజుల్లోగా వీటికోసం ఆశావాహులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

రెండునెలల కసరత్తు తర్వాత..

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్పొరేషన్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీలు, సొసైటీలకు పాలకవర్గాలు నియమించినా ఆలయాలకు ట్రస్టుబోర్డుల నియమాకం కోసం నియోజకవర్గాల్లో కూటమి పార్టీల నాయకులు ఎదురుచూపులు చూడాల్సి వచ్చింది. ఇప్పటికే చిన్న ఆలయాల ట్రస్టుబోర్డులు నియమించేందుకు ఎక్కడికక్కడ నోటిఫికేషన్లు జారీ చేసి దరఖాస్తులు స్వీకరించి విచారణ ప్రక్రియ పూర్తి చేసినా ఇప్పటివరకూ ధర్మకర్తల మండళ్లను ఏర్పాటు చేస్తూ తుది ఉత్తర్వులు విడుదల కాలేదు. రూ.కోటి నుంచి రూ.5కోట్లు వరకూ ఆదాయం ఉన్న ప్రముఖ ఆలయాలకు ట్రస్టుబోర్డుల ఏర్పాటుపై రెండు నెలల కసరత్తు అనంతరం దరఖాస్తుల స్వీకరణకు నోటిఫికేషన్ విడుదల చేస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

20రోజులు గడువు

ట్రస్టుబోర్డుల ఏర్పాటు నిమిత్తం రాష్ట్రప్రభుత్వం గురువారం జీవో జారీ చేయగా 20 రోజుల్లోగా ఆయా ఆలయాల ధర్మకర్తల మండలి సభ్య పదవులు(ట్రస్టీలు) కోసం ఆశావాహులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందు నిమిత్తం దరఖాస్తు ఫారం ప్రొఫార్మాను జీవోకు జత చేశారు. ఈ దరఖాస్తులను ఆయా ఆలయ ఈవోలకు అందజేయాల్సి ఉంటుంది. వీటిపై విచారణ తర్వాత ట్రస్టుబోర్డులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తుంది. ట్రస్టీల ప్రమాణస్వీకారం అనంతరం ఆయా ఆలయాల ధర్మకర్తల మండలి చైర్మన్లను ఎన్నుకోనున్నారు. జీవో జారీ కావడంతో ఆశావహుల్లో సందడి మొదలైంది. ఆలయాలు ఉన్న నియోజకవర్గాల్లో టీడీపీ, జనసేన, బీజేపీల మధ్య ఇప్పటికే పదవుల పంపకంపై చర్చలు కొలిక్కి వచ్చాయి. ఆయా పార్టీలకు కేటాయించిన పదవుల ఆధారంగా దరఖాస్తు చేసుకోనున్నారు.

అన్నవరం కోసం ఎదురుచూపులే

రాష్ట్రవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన అన్నవరం సత్యనారాయణస్వామి దేవస్థానానికి మాత్రం ఇప్పటివరకూ ట్రస్టుబోర్డు ఏర్పాటు కాలేదు. ఇక్కడ వంశపారంపర్య చైర్మన్ ఉండడంతో ట్రస్టుబోర్డుల సభ్యుల నియామకానికే నోటిఫికేషన్ జారీ కావాల్సి ఉంది. ఈ పదవుల కోసం కాకినాడ జిల్లాతోపాటు రాష్ట్రవ్యాప్తంగా పలువురు పోటీపడుతూ ఉంటారు. ఇప్పటికే పదవుల కేటయింపుపై కూటమి పార్టీల మధ్య రాష్ట్ర స్థాయిలో చర్చలు జరిగాయి.

చిన్నఆలయాలకు, సత్రాలకు కూడా..

కాకినాడ జిల్లాలోని మరో 8ఆలయాలు, దేవదాయశాఖ అధీనంలోని సత్రాలకు ధర్మకర్తల మండళ్ల ఏర్పాటు నిమిత్తం ఏపీ ధార్మిక పరిషత్ సభ్య కార్యదర్శి హోదాలో దేవదాయశాఖ కమిషనరు కె.రామచంద్రమోహన్ గురువారం రాత్రి నోటిఫికేషన్ జారీ చేశారు. పిఠాపురంలోని శ్రీసంస్థానసత్రం, కాకినాడ రూరల్ మండలం సర్పవరంలోని భవన్నారాయణస్వామిఆలయం, పెద్దాపురంలోని ఆర్బీబీఎస్ సత్రం, మండలంలోని కాండ్రకోటలోని నూకాలమ్మ దేవస్థానం, జగ్గంపేట మండలం కాట్రావులపల్లిలోని పీఎల్వీ సత్రం, కాకినాడలోని కోకనాడ అన్నదాన సమాజం, బంగారు చినశోభనాద్రి సత్రం, మంత్రి పగ్గడ వారి సత్రాలకు ధర్మకర్తల మండళ్లు ఏర్పాటు కానున్నాయి.

- దరఖాస్తులు ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ జారీ
- ఉమ్మడి జిల్లాలో 16 దేవాలయాలకు ధర్మకర్తల మండళ్లు

ఆలయాలు ఇవే

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా 16 ఆలయాల ట్రస్టు బోర్డుల ఏర్పాటుకు జీవో జారీ కాగా ఇందులో కాకినాడ జిల్లాకు సంబంధించి ఏడు, కోనసీమ ఆరు, తూర్పుగోదావరి జిల్లాలోని మూడు ఆలయాలున్నాయి.

● కాకినాడ జిల్లాకు సంబంధించి పిఠాపురంలోని పాదగయక్షేత్రంలోని కుక్కుటేశ్వరస్వామి దేవస్థానం, శ్రీపాదులవారి జన్మస్థానంగా ప్రసిద్ధిగాంచిన శ్రీపాద శ్రీవల్లభ మహాసంస్థానం, పంచారామక్షేత్రాల్లో ఒకటిగా ఉన్న సామర్లకోట కుమారరామ భీమేశ్వరస్వామి దేవస్థానం, చదలవాడ తిరుపతిలోని శృంగార వల్లభస్వామి ఆలయం, పెద్దాపురం మరిడమ్మ దేవస్థానం, తుని తలుపులమ్మలోవ, కాకినాడ ఎంఎస్ఎన్ చార్టీస్‌లకు ట్రస్టుబోర్డులు ఏర్పాటు కానున్నాయి.

● కోనసీమ జిల్లాలోని వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయం, అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయం, అప్పనపల్లి బాలబాలాజీ ఆలయం, అమలాపురం వెంకటేశ్వరస్వామి ఆలయం, మురముళ్లలోని వీరేశ్వరస్వామి దేవస్థానం, మందపల్లి మందేశ్వరస్వామి ఆలయాలకు ట్రస్టుబోర్డులు ఏర్పాటు చేస్తారు.

● తూర్పుగోదావరిజిల్లాలోని రాజమహేంద్రవరంలోని పీఎంకే చౌల్ట్రీ, నాళంవారి సత్రం, నిడదవోలు కోట సత్తెమ్మవారి ఆలయానికి ట్రస్టుబోర్డులు ఏర్పాటు కానున్నాయి.



వాడపల్లి వెంకన్న ఆలయ ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్ జారీ

ఆత్రేయపురం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి నియమాకానికి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. గ్రేడ్-1 స్థాయిలో ఉన్న ఈ ఆలయం డీసీ హోదాకు చేరుకుంది. వార్షిక ఆదాయం రూ.30 కోట్లనుంచి రూ.35కోట్లుపైనే ఉంటుంది. డిప్యూటీ కమిషనరు హోదా కలిగిన ఈ ఆలయానికి కూటమి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. దేవదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వి.వినయ్‌చంద్ గురువారం నోటిఫికేషన్ విడుదల చేశారు. 17మంది ధర్మకర్తలను నియమించాల్సి ఉంది. మరో అర్చక ఎక్స్‌అఫీసియో నియమించనున్నారు. 17మందిలో ఏడుగురు మహిళలకు ధర్మకర్తల మండలిలో చోటు కల్పించాల్సి ఉంది. అందులో నాయీబ్రాహ్మణ, బ్రాహ్మణ కులాలకు చెందిన వ్యక్తులకు విధిగా చోటు కల్పించాలి. ఈ మేరకు ఉత్తర్వులు వెలువడ్డాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలకు ట్రస్టు బోర్డు నియామకం చేపట్టనున్నారు. దేవదాయ కమిషనరు రామచంద్రమోహన్ నుంచి రావాల్సిన ఉత్తర్వుల మేరకు నోటిఫికేషన్ విడుదల చేసి ధర్మకర్తల మండలి నియామకం కోసం ఉత్తర్వులు అందజేయనున్నారు. 20రోజుల్లోగా

- 17మంది ధర్మకర్తల నియామకం కోసం దరఖాస్తుల స్వీకరణ

అర్హులైన దరఖాస్తులు పరిశీలించి కమిషనర్ కార్యాలయానికి పంపించనున్నారు. స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించిన వ్యక్తులకు ధర్మకర్తల మండలిలో స్థానం లభించనుంది. జిల్లావ్యాప్తంగా ధర్మకర్తల మండలిలో చోటు కోసం కూటమి పార్టీల నేతలు ముమ్మర ప్రయత్నాలు సాగిస్తున్నారు. స్థానిక నేత, క్షత్రియ వర్గానికి చెందిన నేతకు చైర్మన్ గిరి దక్కనుంది.

స్కానర్ ఉందిగా..



కాకినాడలో స్కానర్‌లో డిజిటల్ పేమెంట్ చేస్తున్న యువకుడు

- క్యూఆర్ కోడ్‌తో డిజిటల్ పేమెంట్లు
- చిన్న దుకాణాల్లోను పెరిగిన నగదు రహిత లావాదేవీలు
- ప్రజల్లో పెరిగిన అవగాహన

టీ తాగినా.. టిఫిన్ తిన్నా.. టూత్‌పేస్ట్ కొన్నా.. టీపొడి కొన్నా.. షాపింగ్ మాల్‌కి వెళ్లినా.. చిన్న బడ్డీ కొట్టైనా.. ఎక్కడికి వెళ్లినా ఈ మధ్య కాలంలో వినిపించే పదం.. స్కానర్ ఉందా..? స్కాన్ చేసేయన్నా.. ఒకప్పుడు నగదు లావాదేవీలు మాత్రమే జరిగేవి. కానీ కేంద్ర ప్రభుత్వ చొరవతో డిజిటల్ పేమెంట్స్ పెరిగాయి.

కార్పొరేషన్(కాకినాడ), ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): పట్టణాల్లోనే కాక గ్రామాల్లోను డిజిటల్ పేమెంట్లు పెరిగాయి. ఆరేళ్లక్రితం పెద్దనోట్లను రద్దు చేసిన కేంద్రం ప్రభుత్వం ఆర్థిక సంస్కరణల్లో భాగంగా నగదు రహిత లావాదేవీల మీద దృష్టి సారించింది. దీంతో బ్యాంకర్లు గ్రామస్థాయి నుంచి క్షేత్రస్థాయిలో నగదు రహిత లావాదేవీల మీద ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రారంభదశలో ప్రజలు లావాదేవీలు చేసుకునేందుకు ఇబ్బందులు పడినప్పటికీ ప్రస్తుతం పూర్తిస్థాయిలో నగదు రహిత లావాదేవీలకు అలవాటుపడ్డారు. దుకాణానికి వెళ్లినా, పెట్రోల్‌బంక్‌కు వెళ్లినా క్యూఆర్ కోడ్ అందుబాటులో ఉండడంతో వినియోగదారుల చేతిలో డబ్బులు లేకపోయినా స్మార్ట్ ఫోన్‌తో ఆర్థిక లావాదేవీలు జరుపుతున్నారు.

క్యూఆర్ కోడ్‌తో..

ఒకప్పుడు అందరూ ఎక్కడికి వెళ్లిన సరిపడా డబ్బులు తీసుకెళ్లేవారు. ఆర్టీసీ, రైల్వే ప్రయాణంలో చిల్లర సమస్య మరీ ఎక్కువగా ఉండేది. ఇంకా అవసరమైతే బ్యాంక్, ఏటీఎం సెంటర్‌లో నగదువిత్ డ్రా చేసుకుని వినియోగించుకునేవారు. ప్రస్తుతం ఆపరిస్థితి కనిపించడంలేదు. మారుతున్న కాలానికి అనుగుణంగా స్మార్ట్ ఫోన్లు, నగదు బదిలీల కోసం మొబైల్ యాప్‌లు అందుబాటులోకి వచ్చాయి. నగదురహిత లావాదేవీల కోసం క్యూఆర్ కోడ్ మార్కెట్లో దర్శనమిస్తున్నాయి. దీంతో చిన్నపాటి తోపుడు బండ్లవద్ద నుంచి పెద్ద వ్యాపారస్తులు, కార్పొరేట్ ఆస్పత్రులు, ఆర్టీసీ బస్సుల్లో, రైల్వేస్టేషన్‌ల్లో ఈ క్యూఆర్ కోడ్‌లు అందుబాటులో ఉండడంతో రోజుకు ఒక్కరూపాయి మొదలు లక్షల వరకు యాప్‌ల ద్వారా నగదు రహిత ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తున్నారు.

వివిధ యాప్‌లు..

ఆన్‌లైన్ ద్వారా నగదు రహిత లావాదేవీలు చేసేందుకు స్మార్ట్ ఫోన్‌ల్లో వివిధ రకాల యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం, డిజిటల్ రూపే, అమెజాన్‌పే, వాట్సప్‌పే లాంటి యాప్‌లతోపాటు బిల్ డెస్క్ వంటివాటలోను డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయి. యాప్ కంపెనీ నిర్వాహకులు, వ్యాపారుల సౌకర్యార్థం దుకాణదారులకు సౌండ్ బాక్సులు కూడా ఇస్తున్నారు. రోజువారీ లావాదేవీలను బట్టి రుణాలు కూడా మంజూరు చేస్తుండడంతో వ్యాపారులు క్యూఆర్ కోడ్‌ల మీద ఆసక్తి కనబరుస్తున్నారు. దీంతో వ్యాపారులకు చిల్లర గొడవ తప్పింది.

చిల్లర ఇబ్బందులు తప్పాయి

-వారణాసి శ్రీనివాసరావు, కాకినాడ



గతంలో కిరాణాదుకాణానికి పెద్దనోటు తీసుకు వెళ్తే చిల్లరకోసం చాలా ఇబ్బందులు పడేవాళ్లం. అవసరం లేకపోయినా వేరే సరుకులను కొనుగోలు చేయాల్సి వచ్చేది. స్మార్ట్ ఫోన్ల ద్వారా చెల్లింపులతో చిల్లర కష్టాలు తగ్గాయి.

అవగాహన కల్పిస్తున్నాం

-రాజాబాబు, కిరాణాషాపు యజమాని



షాపులకు వచ్చేవారందరూ ఏది కొన్నా స్మార్ట్ ఫోన్ల ద్వారా చెల్లిస్తున్నారు. డిజిటల్ పేమెంట్లు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మాకు చిల్లర కష్టాలు తగ్గాయి. క్యూఆర్ కోడ్ గురించి తెలియని వారికి తెలియజేస్తున్నాం.



జ్యోతిప్రజ్వలన చేసి గిరిజన దినోత్సవాన్ని ప్రారంభించిన ఉప కులపతి ప్రసన్నశ్రీ

గిరిజన సంస్కృతిని సాంకేతికతతో పరిరక్షించుకుందాం

అంతర్జాతీయ గిరిజన దినోత్సవంలో 'నన్నయ' ఉప కులపతి ప్రసన్నశ్రీ

దివాన్‌చెరువు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మౌళిక రూపంలో ఉండే అపారమైన గిరిజన సాహిత్య, సంస్కృతి సంపదను సాంకేతిక పరిజ్ఞానంతో పరిరక్షించి భావితరాలకు అందించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ పిలుపునిచ్చారు. నన్నయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం సహకారంతో ఎస్సీ, ఎస్టీ సెల్, విశ్వవిద్యాలయం సైన్స్-టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ గిరిజన దినోత్సవం-2025ను గురువారంనిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వీసీ మాట్లాడుతూ స్థానిక ప్రజలు, కృత్రిమ మేథస్సు-హక్కులను కాపాడుకోవడం, భవిష్యత్తును రూపొందించడం అనే అంశంతో ప్రపంచ గిరిజన దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. గిరిజన ప్రాంతాల్లోని భాష, సంస్కృతి, సాహిత్యం ఎంతో ప్రత్యేకమైనవని తెలిపారు. చిన్న, చిన్న గూడేల్లో స్వచ్ఛమైన గిరిజన సాహిత్యం తారసపడుతుందన్నారు. గిరిజనులు వాడుక భాషతో మౌఖికంగా సాహిత్య సేద్యం చేస్తున్నారన్నారు. ప్రకృతితో బంధం ఏర్పరచుకుని రాయిలో కూడా దేవుని చూడగలిగే మంచి మనసున్న వారే గిరిజన పుత్రులు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజన ప్రాంతాల్లో రహదారులు వేయడం అభినందనీయమన్నారు. పాఠశాలలు, ఆసుపత్రులే అసలైన దేవాలయాలని చెప్పారు. ఐక్యరాజ్యసమితి ప్రకారం అంతరించిపోతున్న భాషలు మౌఖిక చరిత్రలనుసంరక్షించడానికి, పూర్వీకుల భూములను మ్యాప్ చేయడం వంటివాటికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడుతుందన్నారు. ఆంధ్ర గిరిజన వర్గాలు భావితరాలకు సజీవవారసత్వ సంపద అని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి మాట్లాడుతూ నేటి ఆధునిక మానవుల ఆదిమ జీవితం ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లోనే ఆరంభమైందన్నారు. గిరిజన ప్రాంతాల్లోని వివిధ రకాల సంస్కృతి, సంప్రదాయాలను ప్రస్తావించారు. భారత స్వాతంత్రోద్యమంలో గిరిజనవీరుల కృషి చిరస్మరణీయమన్నారు. గిరిజన సంస్కృతిని ప్రతిబింబిస్తూ కూచిపూడి డిప్లొమా విద్యార్థుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. విశ్వవిద్యాలయ అధికారులు వారితో కలిసి నృత్యం చేశారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్, సదస్సు కన్వీనర్ పి.విజయనిర్మల, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆకట్టుకున్న విద్యార్థినుల నృత్య ప్రదర్శన



కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ జట్ల మధ్య హోరాహోరీగా సాగుతున్న మ్యాచ్



తలపడుతున్న ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర జట్ల క్రీడాకారులు

రెండు డ్రా రెండు వన్‌సైడ్

జాతీయ మహిళా జూనియర్ హాకీ పోటీల్లో ముగిసిన లీగ్ మ్యాచ్‌లు

రేపటి నుంచి క్వార్టర్ ఫైనల్స్

కార్పొరేషన్ (కాకినాడ), ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): హాకీ ఇండియా 15వ జూనియర్ మహిళా జాతీయ చాంపియన్‌షిప్-2025లో భాగంగా కాకినాడ జిల్లా క్రీడా మైదానంలోని ఆస్ట్రోటర్ఫ్ ఫీల్డ్‌లో గురువారం నాలుగు మ్యాచ్‌లు జరిగాయి. రెండు మ్యాచ్‌లు డ్రాగా ముగియగా, మరో రెండు మ్యాచ్‌లు వన్‌సైడ్ అయ్యాయి. ముఖ్య అతిథిగా మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ ఎం.సుభాకరరావు హాజరయ్యారు. రాష్ట్ర హాకీ సంఘ కార్యదర్శి హర్షవర్ధన్, సంయుక్త కార్యదర్శి వి.రవిరాజు, కోశాధికారి పి.థామస్‌పీటర్, భవానీ శంకర్ ముఖ్య అతిథులుగా హాజరై మ్యాచ్‌లను వీక్షించారు.

పంజాబ్-చండీఘర్ మధ్య జరిగిన మ్యాచ్ 1-1తో డ్రాగా ముగిసింది. బెంగాల్-ఉత్తరప్రదేశ్ మధ్య జరిగిన మ్యాచ్ 1-1తో డ్రా అయ్యింది. కర్ణాటక-ఛత్తీస్‌గఢ్ మధ్య జరిగిన మ్యాచ్ 6-1తో ఛత్తీస్‌గఢ్ విజయం సాధించింది. ఆంధ్రప్రదేశ్-మహారాష్ట్ర మధ్య జరిగిన మ్యాచ్‌లో మహారాష్ట్ర 5-1తో విజయం సాధించింది.

మొత్తం 29 రాష్ట్రాల నుంచి జట్లు పాల్గొనగా గురువారంతో లీగ్ మ్యాచ్‌లు ముగిశాయి. క్రీడాకారులకు శుక్రవారం విశ్రాంతి ఇచ్చారు. చివరికి మిగిలిన ఎనిమిది జట్లు శనివారం జరిగే క్వార్టర్ ఫైనల్స్‌లో తలపడనున్నాయి.

క్వార్టర్ ఫైనల్ 1.హర్యానా వర్సెస్ ఒడిసా, 2.మధ్యప్రదేశ్ వర్సెస్ ఛత్తీస్‌గఢ్, 3.జార్ఖండ్ వర్సెస్ పంజాబ్, 4.మహారాష్ట్ర వర్సెస్ ఉత్తరప్రదేశ్

10న సెమీ ఫైనల్స్, 12న ఫైనల్స్

క్వార్టర్ ఫైనల్స్ ఆడిన 8 జట్లలో మిగిలిన నాలుగు జట్లు 10న సెమీ ఫైనల్స్ ఆడనున్నాయి. 11న విశ్రాంతి దినం. మూడో స్థానం కోసం 12వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంటకు లూజర్ సెమీఫైనల్ మ్యాచ్ జరగనుంది. మిగిలిన రెండు జట్లు సాయంత్రం 3 గంటలకు ఫైనల్ మ్యాచ్‌లో తలపడతాయని డీఎస్‌డీవో శ్రీనివాస్‌కుమార్, రాష్ట్ర హాకీ సంఘ సంయుక్త కార్యదర్శి వి.రవిరాజు చెప్పారు.



డబ్బులు లేవంటూనే లక్షల ఎకరాల భూసేకరణ

- మోదీ, చంద్రబాబు దొందూ దొందే
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణ

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి భూసేకరణ ప్రధాన అజెండాగా మారిపోయిందని, డబ్బులు లేవంటూనే లక్షల ఎకరాల భూసేకరణ చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణ వ్యాఖ్యానించారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఆనం రోటరీ హాలులో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము అధికారంలోకి వస్తే భూమిలేని పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్ల భూమి ఇస్తామని చెప్పారన్నారు. అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా ఆ ఊసే ఎత్తట్లేదన్నారు. ఇళ్ల స్థలాల కోసం సీపీఐ కార్యకర్తలు కొన్ని ప్రాంతాల్లో పేదలతో దరఖాస్తులు చేయిస్తుంటే అధికార పార్టీ వారే చేయాలని అడ్డుకుని వారికి నచ్చివారితోనే దరఖాస్తు చేయించే పరిస్థితి వుందన్నారు. మరోపక్క రాష్ట్రంలో ప్రాంతీయ వైషమ్యాలు రెచ్చగొట్టడానికి ఉత్తరాంధ్రలో పరిశ్రమలు పెడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో దళితులు, మైనార్టీలు, మహిళలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవట్లేదన్నారు. దళితులను హింసిస్తే సాక్షాత్తు మంత్రే సమర్థించడం రాష్ట్రంలో దళిత వ్యతిరేక పాలనకు నిదర్శనమన్నారు. కస్టడీలో ఉన్న వారిని కొట్టే హక్కు పోలీసులకు లేదన్నారు. దేశంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు దొందూ దొందే అని విమర్శించారు. సనాతన ధర్మాన్ని కాపాడాలని చిలకపలుకులు పలికిన మోదీ ఇప్పుడు మిజోరం ఎన్నికల్లో తమను గెలిపిస్తే బీఫ్‌ను ఆహారంగా ప్రకటిస్తామని చెప్తున్నారన్నారు. రాష్ట్రంలో ఇచ్చిన హామీలను చంద్రబాబు నెరవేర్చలేదన్నారు. ఈ నెల 23, 24 తేదీల్లో ఒంగోలులో జరిగే సీపీఐ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్రంలోని పరిస్థితులపై చర్చించి ప్రజా పోరాటాలపై కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.



రాజమహేంద్రవరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

జాతీయ కార్యవర్గ సభ్యురాలు వనజ అక్కినేని మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల అనంతరం రాష్ట్రంలో మరో విద్యుత్ ఉద్యమం చేపడతామన్నారు. జగన్ ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన చంద్రబాబు మీటర్లు బిగిస్తే బద్దలుకొడతామన్నారన్నారు. ఇప్పుడు అదే స్మార్ట్ మీటర్లను బిగించాలని ప్రయత్నిస్తున్నారని, అదానీ మీటర్లను ప్రజలు వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును జగన్ ప్రభుత్వం తగ్గించిందని ఆందోళన చేసిన చంద్రబాబు ఇప్పుడే అదే ఎత్తును ఎందుకు అంగీకరించారని ప్రశ్నించారు. పైగా అదే కాంట్రాక్టరుకే మళ్లీ ప్రాజెక్టును ఎలా అప్పగించారని నిలదీశారు. రాష్ట్రంలో ఎన్నో ప్రాజెక్టులు ఉండగా... వాటిని పూర్తి చేయకుండా కొత్తగా బనకచర్ల ప్రాజెక్టును తెరమీదకు తేవడం చూస్తే ఈ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులు, కాంట్రాక్టర్ల కోసం పని చేస్తున్నట్టు ఉందని ధ్వజమెత్తారు. చంద్రబాబు సపోర్టుతో కేంద్రంలో ప్రభుత్వం ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రయోజనాలను కూటమి ప్రభుత్వం కాపాడలేకపోతుందని మండిపడ్డారు.

విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.రాంబాబు, రేఖా భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి స్నానానికి వెళ్లి వస్తూ...

రోడ్డు ప్రమాదం

- కుమార్తె మృతి, కుమారుడి పరిస్థితి విషమం
- తీవ్రంగా గాయపడిన తల్లిదండ్రులు



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చిన్నారి వెంకటదుర్గ



గాయాలపాలైన పండూరు రాంబాబు, వీరలక్ష్మి దంపతులు

గోకవరం, ఆగస్టు7(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరంలో గోదావరి స్నానానికి వెళ్లి వస్తూ జరిగిన రోడ్డు ప్రమాదంలో కుమార్తె మృతి చెందగా, కుమారుడి పరిస్థితి విషమంగా ఉండగా, తల్లిదండ్రులు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని బావాజీపేట గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు, స్థానికుల కథనం ప్రకారం... తూర్పుగోదావరిజిల్లా గోకవరం మండలం కామరాజుపేట గ్రామానికి చెందిన పండూరు రాంబాబు, వీరలక్ష్మి దంపతులతోపాటు వారి కుమార్తె వెంకట దుర్గ(7), కుమారుడు పూర్ణకిరణ్‌లు వరలక్ష్మి పూజ సందర్భంగా మోటారు సైకిల్‌పై గోదావరిస్నానం చేసేందుకు గురువారం ఉదయం రాజమహేంద్రవరం వెళ్లారు. అక్కడ స్నానమాచరించిన అనంతరం తిరిగి స్వగ్రామం బయలు దేరి వస్తుండగా మండలంలోని బావాజీపేట -వీరలంకపల్లి గ్రామాల మధ్య వీరు ప్రయాణిస్తున్న మోటారుసైకిల్‌ను ఎదురుగా వస్తున్న గ్యాస్ ట్యాంకర్ ఢీకొంది. దీంతో రాంబాబుతోపాటు భార్య, కుమార్తె, కుమారుడు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే క్షతగాత్రులను గోకవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుమార్తె వెంకటదుర్గ, కుమారుడు పూర్ణకిరణ్ పరస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం నిమిత్తం వారిని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ వెంక టదుర్గ మృతి చెందింది. పూర్ణకిరణ్ పరిస్థితి కూడా విషమంగా ఉండటంతో అక్కడి నుంచి కాకినాడ ప్రభు త్వాసుపత్రికి తరలించారు. బాధితుడు రాంబాబు ఇటుక బట్టీలో కూలి పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుం టున్నాడు. జరిగిన సంఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆశ తీరినా..ఊపిరిలేదు!




ముగ్గురు ఆడబిడ్డలు, మృత శిశువుతో పండా సింధూర మృతదేహం

- నాలుగో కాన్పులో మగ పిల్లాడు.. ఆ తల్లి ఆశ తీరినా ప్రాణం నిలవలేదు
- 20 రోజులు ముందుగానే ఆసుపత్రిలో చేర్చినా ఫలితం దక్కలేదు
- రాజమహేంద్రవరం ఆసుపత్రికి చేరేసరికే గర్భిణీ, శిశువు మృతి
- ముగ్గురు పిల్లలను అనాథలను చేసి వెళ్లిపోయిన తల్లి
- ఘటనపై విచారణకు ఆదేశించామన్న ఐటీడీఏ పీవో

రంపచోడవరం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): రంపచోడవరం ఏరియా ఆసుపత్రి నిర్లక్ష్యానికి ముగ్గురు ఆడబిడ్డల తల్లి తన నాల్గవ కాన్పులో ప్రసవ సమయంలో ప్రాణాలు కోల్పో గా, ఆమె గర్భంలో ఉన్న శిశువు కూడా మరణించింది. అల్లూరి జిల్లా దేవీపట్నం మండలం దామనపల్లికి చెందిన ముగ్గురు ఆడబిడ్డల తల్లి పండా సింధూరం(29)నాల్గవ కాన్పుకోసం జూలై 18న రంపచోడవరం ఏరియా ఆసుపత్రి లో చేరితే 20 రోజుల పర్యవేక్షణ అనంతరం బుధవారం ఆమెకు సహజప్రసవం చేయాలని ప్రయత్నించి విఫలమైన ఆసుపత్రి వైద్యులు పరిస్థితి చేయి దాటిపోయాక మాత్రం హుటాహుటిని రాత్రి రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా అక్కడికి చేరుకున్నాక తక్షణం సిజే రియన్ చేయాలని వైద్యులు నిర్ణయించారు. ఆమె మరణించడంతో గర్భంలో ఉన్న బిడ్డ కోసం సిజేరియన్‌చేసి చూస్తే ఆమె కడుపున ఉన్న మగబిడ్డ కూడా మరణించింది. పండా సింధూరం తన భర్తతో రాజమహేంద్రవరంలో జీవిస్తోంది.

ఆమె ఇప్పటికే ముగ్గురు ఆడపి ల్లలకు సహజ ప్రసవంలో జన్మనిచ్చింది. నాల్గవ కాన్పులోనైనా దేవుడు తమకు మగబిడ్డను ప్రసాదిస్తాడని ఆ దంపతులు ఆశించారు. ఆశించినట్టుగానే ఆమె కడుపున మగబిడ్డ రూపుదిద్దుకుంది. తన పుట్టింటి వద్ద బంధువులు, అంగన్‌వాడీ, స్థానిక వైద్య-ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణ, ఎప్పటికపుడు వైద్యుల పర్యవేక్షణలో దామనపల్లిలోనే ఏంతో ఆశగా జీవించింది. వైద్యుల సూచనలతో ఆగస్టు మొదటివారంలో ప్రసవం జరగవచ్చునని గుర్తించి వారి సూచనతోనే ఈమెను జూలై 18న రంపచోడవరం ఆసుపత్రిలో చేర్చి వైద్యుల పర్యవేక్షణలో ఉంచారు. కాగా బుధవారం ఆమెకు ప్రసవం వచ్చే అవకా శాన్ని గుర్తించిన వైద్యులు ప్రసవానికి ఏర్పాట్లు చేసుకున్నారు. అందుకు తగ్గట్టుగానే ప్రసవ గదిలో ఆమెకు ప్రసవాన్ని కల్పించే చర్యలను చేపట్టారు. ఆమె ప్రసవం ప్రమాదభరితంగా మారిందని చివరిక్షణంలో బుధవారంరాత్రి రాజ మహేంద్రవరం ఆసుపత్రికి ఆమెను తరలించా రు. కానీ అక్కడకు చేరుకునే సరికే పరిస్థితి చేజారిపోయింది. హుటాహుటిన సిజేరియన్ చేయాల్సిన పరిస్థితి ఏర్పటడం, ఆ పరిస్థితు ల్లోనే సదరు మహిళ మృతి చెందడం, కడుపులో ఉన్న బిడ్డకోసం సిజేరియన్ చేసినా కడుపులో ఉన్న మగబిడ్డ మృతి చెందడం జరిగిపోయాయి. ఈ ఆసుపత్రిలో ఇటీవల ఇటువంటి నిర్లక్ష్య ఘటనలు పలు చోటుచేసుకున్నాయి. గత నెల లోనే వై.రామవరం మండలం జాజిగడ్డకు చెందిన కాకూరి పార్వతి ప్రసవం కోసం వచ్చి మృతి చెందగా, బిడ్డ ప్రాణాలతో మిగిలింది. రంపచోడవరానికి చెందిన మరో గిరిజన మహిళ ను కూడా ప్రసవం కోసం ప్రయత్నంచేసి విఫల మై ప్రసవం మధ్యలోనే రాజమండ్రికి తరలించ గా మార్గమధ్యంలోనే అంబులెన్సులో ఆమె ప్రసవించింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా అనేక సౌకర్యాలను కల్పిస్తే కేవలం నిర్లక్ష్యం కారణంగా గర్భిణులకు సుఖ ప్రసవాన్ని కల్పిం చడంలో మాత్రం ఈ ఆసుపత్రి విఫలమైంది. ఈ ఆసుపత్రిపై నిరంతర పర్యవే క్షణ ఉంచాల్సిన ఐటీడీఏ, ఇతర ఉన్నతాధికారులు సైతం ఏమీ పట్టనట్టు వ్యవహరించడంతోనే ఈ పరిస్థితులు ఏర్ప డుతున్నాయి. ఈతాజా ఘటనపై మాత్రం ఐటీడీఏ ప్రాజెక్టు అధికా రి కట్టా సింహాచలం స్పందించి విచారణకు ఆదేశించారు. అల్లూరి, రాజమండ్రి జిల్లాల ఆరో గ్య సేవల కో-ఆర్డినేటర్లు విచారణ జరుపుతు న్నారని, నివేదికలనుబట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

చామంతి ఏమిటే.. ఈ వింత!



చామంతి కిలో రూ.550 - శ్రావణం ఎఫెక్ట్

కడియం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): కడియపులంక అంతర్‌రాష్ట్ర పూలమార్కెట్ నుంచి రాష్ట్రం నలుమూలలకు పూలు ఎగుమతి అవుతాయి. చామంతి, బంతి పూలు మాత్రం డిసెంబర్‌లో ప్రారంభమై మార్చి, ఏప్రిల్‌నెల వరకు ఉంటాయి. క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి వంటి పండుగల వరకు మనప్రాంతంలో పూసిన బంతి, చామంతి పూలు మనకు లభిస్తాయి. మిగిలిన మాసాల్లో బంతి పూలను కర్నాటక రాష్ట్రం నుంచి, చామంతి పూలను తమిళనాడు నుంచి పూలవ్యాపారులు దిగుమతి చేసుకుని విక్రయాలు సాగిస్తుంటారు. ఆయా రాష్ట్రాల నుంచి రోజుకు 5వేల కేజీలు దిగుమతి చేసుకుంటే, శ్రావణమాసం, వివాహాల సమయంలో మాత్రం రోజుకు సుమారు 25నుంచి 30 టన్నుల వరకు పూలు దిగుమతి అవుతుంటాయని పూల వ్యాపారులు చెబుతున్నారు. ఈ ప్రాంతం నుంచి రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు బస్సులు, వాహనాలద్వారా పూలను ఎగుమతి చేస్తుంటారు. మల్లెలు, జాజులు, కాగడాలు, లిల్లీ, కనకంబరం వంటి పూలు మాత్రం ఇక్కడే లభ్యమవుతాయి. వీటి ధరలు మాత్రం మామూలు రోజుల్లో సామాన్యంగా ఉంటే, ముహూర్తాలు, శుభకార్యాలు, పండుగలు, శ్రావణ శుక్రవారం వంటి రోజుల్లో మాత్రం మారుతుంటాయి.

కడియపులంక మార్కెట్‌లో పూల ధరలు

పూలు	గతంలో	ప్రస్తుతం
ఎల్లోచామంతి (కిలో)	రూ.250	రూ.550
వైట్‌చామంతి(కిలో)	రూ.200	రూ.500
నీలం చామంతి (కిలో)	రూ.200	రూ.350
కనకంబరం బారు(1)	రూ. 70	రూ.270
బంతి (కిలో)	రూ. 60	రూ.120
లిల్లీ (కిలో)	రూ.100	రూ.500
మల్లెలు (కిలో	రూ.600	రూ.1,000
కాగడాలు (కిలో	రూ.250	రూ.700
జాజులు (కిలో)	రూ.400	రూ.700



ఆనంద్ రీజెన్సీ సీజ్‌ను అడ్డుకుంటున్న కార్మికులు

ఆనంద్ రీజెన్సీ సీజ్‌కు బ్యాంక్ అధికారుల యత్నం

రాజమహేంద్రవరంసిటీ, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి):రాజమహేంద్రవరం హోటల్ ఆనంద్ రీజెన్సీని సీజ్ చేయాలని ఏఆర్‌సిఐఎల్ బ్యాంక్ అధికారులు చేసిన ప్రయత్నాన్ని కార్మికులు అడ్డుకున్నారు. గురువారం స్థానిక కంబాలపేట సమీపంలో ఉన్న హోటల్ ఆనంద్‌రీజెన్సీకి బ్యాంక్ అధికారులు సీజ్ చేయడానికి వస్తున్నట్లుగా సమాచారం కార్మికులకు అందడం వారంతా హోటల్ ఎదుట నిరసన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గేటువద్ద బ్యాంక్ అధికారుల వాహనాన్ని అడ్డుకున్నారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీంతో సెంట్రల్ జోన్ డిఎస్‌పి రమేష్ బాబు పోలీస్ అధికారులు ఆనంద్‌రీజెన్సీ వద్దకు చేరుకున్నారు. బ్యాంక్ అధికారుల వాహనాన్నిఅడ్డుకోవడంతో ఉద్రిక్త వాతవరణం నెలకొనడంతో పోలీసులు సర్దిచెప్పారు. ఈసందర్భంగా రీజెన్సీ సీఈవో పీవీఆర్ మూర్తి విలేకరులతో మాట్లాడారు. చెన్నైలోని తమ యాజమాన్యం ఆనందరావు డవలపర్స్ పేరున ముంబైలోని ఎఆర్‌సీఐఎల్ బ్యాంక్ నుంచి గతంలో రూ42కోట్లు రుణం తీసుకున్నారని తీర్చలేకపోవడంతో రూ.700కోట్ల ఆస్తిని వారికి హ్యాండోవర్ చేశారని తెలిపారు. అదేవిధంగా రాజమహేంద్రవరంలోని ఆనంద్ రీజెన్సీ హోటల్‌ను గ్యారంటీగా పెట్టారని చెప్పారు. రుణం తీర్చలేకపోవడంతో ఎక్స్‌పార్టీ ఆర్డర్ తీసుకుని ఏపీ హైకోర్టు ద్వారా బ్యాంక్ వాళ్ళు వచ్చారని అయితే హోటల్‌ను సీజ్‌చేసే అధికారి వారికి లేదన్నారు. ఈ రోజు హోటల్‌లో వావాహ వేడుక జరుగుతుందని ఇలాంటి సమయంలో వచ్చి హోటల్ సీజ్ చేయాలనుకోవడం దారుణమన్నారు. ఆనంద్ రీజెన్సీపై ప్రత్యక్షంగా 250మంది కార్మికులు, పరోక్షంగా 400మంది ఆధారపడి జీవనం సాగిస్తున్నారని హోటల్‌ను సీజ్‌చేసి వారందరిని రోడ్డుపై పడేయాలనుకోవడం అన్యాయమన్నారు. రేపు న్యాయస్థానంలో తీర్పు వెల్లడించనున్నారని అంతవరకు ఆగాలని కోరారు. ఇప్పటికే హోటల్‌లో 30 రూమ్‌లను, కిచెన్‌ను సీజ్ చేసారని చెప్పారు. హోటల్‌ను స్వాధీనం చేసుకోవాలని ఆర్డర్‌వుంది తప్పితే సీజ్ చేయాలని లేదన్నారు.హోటల్ సీజ్ చేస్తేఊరుకోమని కార్మిక నాయకులు హెచ్చరించారు.

షాపులోకి దూసుకెళ్లిన కోళ్ల వ్యాన్

- టీ షాపు నిర్వాహకుడి మృతి
- తెల్లావారుజామున కావడంతో తప్పిన పెను ప్రమాదం



వాసంశెట్టి త్రిమూర్తులు (ఫైల్)

పి.గన్నవరం త్రీరోడ్ సెంటర్‌లో షాపుల్లోకి దూసుకుపోయిన కోళ్ల లారీ, అంత్యక్రియల్లో భాగంగా పాడెమోసిన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

పి.గన్నవరం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమజిల్లా పి.గన్నవరం త్రీరోడ్ సెంటర్‌లో గురువారం తెల్లావారుజామున కోళ్ల వ్యాన్ షాపుల్లోకి దూసుకుపోయిన ఘటనలో టీ షాపు నిర్వాహకుడు మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...పి.గన్నవరం గ్రామానికి చెందిన వాసంశెట్టి త్రిమూర్తులు(56) గత కొంతకాలంగా పి.గన్నవరం సెంటర్‌లో టీకొట్టు నిర్వహించుకుంటున్నాడు. ఈ క్రమంలో తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో టీ షాపును తెరిచేందుకు చేరుకున్న త్రిమూర్తులుషాపు ఎదురుగా శుభ్రం చేస్తుండగా గంటిపైపు నుంచి కోళ్ల లోడుతో వస్తున్న వ్యాన్ వేగంగావచ్చి షాపుల్లోకి దూసుకుపోయింది. దీంతో త్రిమూర్తులుకు తీవ్రగాయం కావడంతో చికిత్స నిమిత్తం అమలాపురం తీసుకు వెళ్తుండగా మార్గంమధ్యలో మృతిచెందాడు. త్రిమూర్తులుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. అప్పడే ఇంటి నుంచి షాపుకు వచ్చారని ఇంతలోనే ఘోరం జరిగిపోయిందని కుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరు స్థానికులను కన్నీరు పెట్టిస్తోంది. అమలాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం నిర్వహించామని మృతుడు బంధువులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. జ్యూస్ షాపుతోపాటు టీషాపు, చెరకు రసం షాపుల ముందు భాగంలో ఉండే షెడ్లు నుజ్జు నుజ్జు అయ్యాయి. త్రిమూర్తులు అకాల మరణానికి సంతాపంగా స్థానిక వర్తక సంఘం సభ్యులు మధ్యాహ్నం వరకు షాపులు బంద్‌చేసి తమ ప్రగాడ సానుభూతిని తెలిపారు. పి.గన్నవరంలో జరిగిన అంత్యక్రియల్లో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ త్రిమూర్తులు మృతదేహానికి నివాళులర్పించిన అనంతరం ఆయన స్వయంగా పాడెమోసి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈయాత్రలో కూటమి నాయకులు కుమార్ పాల్గొన్నారు.

ప్రియుడే హంతకుడు..

- తల్లీ, ఇద్దరు కుమార్తెల హత్య కేసులో వీడిన మిస్టరీ..
- వివాహేతర సంబంధంతోనే... లారీ ఓనర్ కమ్ డ్రైవర్ తలే సురేష్‌ను అరెస్టు చేసిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన ఎస్పీ

(కాకినాడ- ఆంధ్రజ్యోతి)

కాకినాడ జిల్లా సామర్లకోటలో సంచలనం రేపిన తల్లీకూతుళ్ల హత్య కేసులో నిందితుడు పోలీసులకు చిక్కాడు. హత్యకు వివాహేతర సంబంధమే కారణమని తేల్చారు. ఈనెల రెండో తేదీ రాత్రి సామర్లకోట సీతారామకాలనీలో నివాసం ఉండే ములపర్తి మాధురి (29), ఆమె కుమార్తెలు పుష్పకుమారి(8), జైజీ జెస్సీలోన (6) హత్యకు గురై రక్తపు మడుగులో పడిఉన్నారు. రాత్రి డ్యూటీకి వెళ్లి ఉదయం ఇంటికి వెళ్లిన వచ్చిన భర్త తీవ్రరక్తస్రావంతో విగతజీవుల్లా పడి ఉన్న భార్య, పిల్లలను చూసి కుప్పకూలిపోయాడు. వెంటనే విషయాన్ని కుటుంబసభ్యులకు, పోలీసులకు తెలియజేశాడు. దీనిపై సామర్లకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. సంఘటన జరిగిన రోజు జిల్లా ఎస్పీ బిందుమాధవ్ సంఘటన స్థలానికి చేరుకుని, హత్యకు గల కారణాలపై ఆరా తీశారు. నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాల ను ఏర్పాటు చేసి గాలించారు. చివరికి మాధురి ప్రియుడే హంతకుడు అని తేల్చారు. ఆ వివరాలను గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ మీడియాకు వెల్లడించారు. సామర్లకోటలో సంచలనం రేపిన హత్యకేసులో అదే ప్రాంతంలోని కొత్తపేటకు చెందిన తలే సురేష్ అనే ట్రక్కు ఓనర్ కం డ్రైవర్ ముద్దాయి అని తెలిపారు. ఇతడు రెండేళ్లుగా మాధురితో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడని, ఆమె కుటుంబ అవసరాలు తీరుస్తూ సహకరించేవాడని పేర్కొన్నారు. ఈ రెండేళ్లలో సురేష్ సుమారు రూ.ఏడు లక్షలను ఆమెతో పాటు, ఆమె కుటుంబసభ్యులకు ఖర్చుచేయడంతో తరచూ మాధురి, సురేష్ మధ్య వివాదాలు రేగడం, తనను తన భర్త నుంచి దూరంగా తీసుకువెళ్లిపోవాలని ఒత్తిడి చేయడం, మరోవైపు ఈ వివాహేతర సంబంధం విషయం సురేష్ భార్యకు తెలిసిపోవడంతో చివరికి మాధురిని అంతం చేయాలని నిర్ణయించుకున్నాడని ఎస్పీ వివరించారు.

మాటామాటా పెరిగి..

రెండో తేదీ రాత్రి పది గంటల తర్వాత మాధురి తన భర్త లేడు రమ్మని సురేష్‌ను పిలవడంతో ఇదే అదనుగా భావించిన సురేష్ మాధురిని హతమార్చేందుకు దుడ్డుకర్రను తన లారీ నుంచి తీసుకుని వెళ్లి ఇంటి గుమ్మం వద్ద వెనుక పెట్టి ఇంట్లోకి ప్రవేశించాడని, కొంతసేపు వీరిద్దరూ మాట్లాడుకున్నారని, అనంతరం ఇరువురి మధ్య బంగారు వస్తువులు, వాషింగ్ మెషీన్ విషయమై మాటామాటా పెరగడంతో కోపోద్రిక్తుడైన సురేష్ తన వెంట తెచ్చుకున్న దుడ్డు కర్రతో తలపై బలంగా మోదీ చంపినట్టు ఎస్పీ చెప్పారు. ఆ సమయంలో కేకలు విని నిద్ర లేచిన చిన్నారులు పుష్పకుమారి, జైజీజెస్సీలోనలను తలపై బలంగా మోది హతమార్చాడన్నారు. అనంతరం మాధురి ఇంటిలో దాచి ఉంచిన బంగారు నగలు, రెండు సెల్‌ఫోన్లు, దుడ్డుకర్రను పట్టుకుని ఇంటి వెనుకనుంచి బయటకు వచ్చి లారీలో కాకినాడ - యానాం మీదుగా వెళ్లిపోయాడని ఎస్పీ తెలిపారు.

సామర్లకోట సుగర్ ఫ్యాక్టరీ వద్ద...

తనపై పోలీసులకు అనుమానం వచ్చిందనే విషయం తెలుసుకున్న సురేష్ ఈ కేసు విషయమై ఓ న్యాయవాది సలహా తీసుకునేందుకు సామర్లకోట రాగా, అతడిని పోలీసులు సుగర్ ఫ్యాక్టరీ వద్ద పోలీసులు అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి లారీ, రూ.రెండున్నర లక్షల విలువ జేసే బంగారు వస్తువులు, అతడి సెల్‌ఫోను, హత్యకు ఉపయోగించిన దుడ్డుకర్రను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. ఈకేసును వేగంగా ఛేదించడంలో సహకరించిన పోలీసు విభాగాలను ఎస్పీ అభినందించారు. పెద్దాపురం డీఎస్పీ డి.శ్రీహరిరాజు, ఎస్‌బీ డీఎస్పీ కేవీవీ సత్యనారాయణ, పెద్దాపురం క్రైం సీఐ ఆర్.అంకబాబు, సామర్లకోట సీఐ కృష్ణభగవాన్, తుని ఎస్సై విజయబాబు, పాల్గొన్నారు.

గుర్తేడు కేంద్రంగా...

- అభిప్రాయాల కోసం జిల్లా ఏర్పాటు చట్టం కింద నోటిఫికేషన్ జారీ చేసిన ప్రభుత్వం
- ఏడుగురు ఐఏఎస్‌ల కిడ్నాప్‌తో దేశ వ్యాప్తంగా గుర్తేడుకు గుర్తింపు

59 గ్రామాలతో 'అల్లూరి'లో కొత్త మండలం

రంపచోడవరం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): అల్లూరి మన్యంలోని రంపచోడవరం రెవెన్యూ డివిజన్ పరిధిలో గుర్తేడు కేంద్రంగా 59 గ్రామాలతో కొత్త మండలాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నోటిఫికేషన్ జారీ చేసింది. వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంగా ఉన్న గుర్తేడు 1987లో ఏడుగురు ఐఏఎస్ అధికారులను అప్పటి పీపుల్స్‌వార్ నక్సలైట్లు కిడ్నాప్ చేసిన ఘటనతో దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందింది. తర్వాత ఈ పరిసర ప్రాంతాల అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో అభివృద్ధికి ఆటంకంగా మారింది. దీనికి పరిష్కారంగా వై.రామవరం మండలంలోని ఎగువ ప్రాంతంగా ఉన్న సుమారు గుర్తేడు, పాతకోట, దారగడ్డ, బొడ్డగండి, కానివాడ, చింతలపూడి పంచాయతీలలోని 59 గ్రామాల కోసం ఈ మండలాన్ని ఏర్పాటు చేస్తున్నారు. గతం కొన్ని దశాబ్దాలుగా ఈ మండలాల ఏర్పాటుపై టీడీపీ ప్రభుత్వమే ఎంతో కసరత్తు చేసింది. ముఖ్యంగా ఈ ఆరు పంచాయతీలలో అభివృద్ధిపరంగా వెనుకబాటుతనాన్ని ప్రభుత్వం గుర్తించింది. ఈ ప్రాంతంలో ఏ అభివృద్ధి సాగించాలన్నా... ఇక్కడికి సుమారు 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న వై.రామవరానికి చేరుకోవడం, లేదా అధికారులు అక్కడి నుంచి ఇక్కడకు చేరుకోవడం ఎంతో వ్యయ, ప్రయాశలతో కూడినది కావడంతో ఇక్కడ మండలం ఏర్పాటు అనివార్యంగా మారింది. కాగా ఇప్పటికే గుర్తేడుకు పోలీసుస్టేషన్ మంజూరై గత దశాబ్దన్నరకాలంగా మారేడుమిల్లిలో నడుస్తోంది. ఇటీవల కాలంలో గుర్తేడు లోనే పోలీసుస్టేషన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ప్రభుత్వం తాజా నోటిఫికేషన్‌తో ఈ మండల ఏర్పాటు కల నిజం కాబోతోంది. జిల్లాల ఏర్పాటు చట్టం కింద గురువారం జారీ చేసిన నోటిఫికేషన్ మేరకు అల్లూరి జిల్లా కలెక్టరు తదనంతర చర్యలు చేపట్టి ప్రజల నుంచి అభిప్రాయాలను, సలహాలను తీసుకుని నివేదిక సమర్పిస్తే తదనంతరం మరో నోటిఫికేషన్ ద్వారా వై.రామవరం మండలం సరిహద్దులను మార్చి, గుర్తేడు మండలానికి సరిహద్దులను ఏర్పాటు చేసి మరో నోటిఫికేషన్ జారీ చేస్తారు.

సినీ ఫక్కీలో..సచివాలయ ఉద్యోగి కిడ్నాప్

- ఉప సర్పంచ్, సిబ్బందిని కత్తులతో బెదిరించిన వైనం
- ప్రేమికుడిపై అనుమానం.. రంగంలోకి దిగిన పోలీసులు

దేవీపట్నం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం శరభవరం సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సోయం సౌమ్యశ్రీ గురువా రం కిడ్నాప్‌కి గురైంది. వివరాలిలా ఉన్నాయి.. సౌమ్యశ్రీ రోజు మాదిరిగానే గురువారం ఉదయం సచివాలయానికి విధులకు వెళ్లింది. అయితే కొద్దిసేపటికే ఇన్నోవా వాహనంలో సుమారు ఏడుగురు వ్యక్తులు సచివాలయంలోకి చొరబడి అక్కడున్న ఉప సర్పంచ్, సచివాలయ సిబ్బందిని కత్తులతో బెదిరించి కిడ్నాప్ చేశారు. ఈ విషయాన్ని వెంటనే సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న రంపచోడవరం డీఎస్పీ, సీఐ సన్యాసిరావు, దేవీపట్నం ఎస్‌ఐ షరీఫ్ సిబ్బం ది సంఘటనా ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. విస్తృతంగా సాంకేతిక పరిజ్ఞానం తో గాలింపు చర్యలు చేపడుతున్నారు. కాగా గతంలో ఈమె తన ప్రేమికుడు మారేడుమిల్లి మండలం వేటుకూరి గ్రామానికి చెందిన అనిల్‌కుమార్‌తో కలిసి సుమారు నెలరోజులు కనిపించకుండాపోయినట్టు పోలీసులు తెలిపారు. దీనిపై అప్పట్లో కేసు నమోదు చేసి దొరికిన తర్వాత తిరిగి తల్లిదండ్రులకు అప్పగించారు. ఇప్పుడు ఈ కిడ్నాప్ ఘటన చూస్తుంటే ప్రేమికుడు చేసిన వ్యవహారంగా పోలీసులు అనుమా నిస్తున్నారు. దీనిపై సౌమ్యశ్రీ తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అగ్నిప్రమాదం కాదు... పెట్రోల్ పోసి అంటించారు

- యానాం ఏటీఎంలో జరిగిన ప్రమాదాన్ని ఛేదించిన పోలీసులు
- రూ.12 లక్షల మేర చోరీ
- ఇద్దరి అరెస్టు



ఏటీఎం నిందితులతో యానాం పోలీసులు

యానాం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): యానాం బస్టాండ్ వెనుక ఉన్న కంచర్ల కాంప్లెక్స్‌లోని ఏటీఎంలో గతనెల 8వ తేదీన జరిగింది .. అగ్నిప్రమాదం కాదని కావాలనే పెట్రోల్ పోసి అంటించారని యానాం పోలీసులు గుర్తించారు. వారి వివరాల మేరకు గత నెలలో ఎస్‌బీఐ ఏటీఎంలో ఒక్కసారిగా మంటలు చేలరేగడంతో అక్కడే ఉన్న మోకానిక్ షెడ్డుకు సంబంధించిన ఐదు ద్విచక్రవాహనంతోపాటు ఒక కారు పూర్తిగా కాలిపోయిన విషయం తెలిసిందే. యానాం ఇన్‌చార్జి ఎస్పీ, సీఐ ఆదేశాల మేరకు ఎస్‌ఐలు పూనిత్‌రాజ్, కట్టా సుబ్బారాజు క్రైం టీమ్‌తో విచారణ చేపట్టారు. సీసీ పుటేజీ ఆధారంగా ఒక వ్యక్తిని గుర్తించడం జరిగింది. ఏటీ ఎంలో క్యాష్ డిపాజిట్ చేసే వ్యక్తులు ఈ సంఘటనకు పాల్పడినట్టు తెలిసింది. ఇందులో కాజులురు మండలం కుయ్యేరుకు చెందిన వెంకటేష్ (బిట్టు), సరేంద్రపాడుకు చెందిన అనిల్‌బాబును అదుపులోకి తీసుకున్నారు. వీరు ప్రక్క ప్రణాళికతో 10 లీటర్లు పెట్రోలు తీసుకువచ్చి ఏటీఎం వేసి నిప్పు పెట్టినట్టు తెలిసింది. దీనికి ప్రధాన కారాణం గత రెండు సంవత్సరాలుగా ఏటీఎంలలో క్యాష్ డిపాజిట్ చేస్తూ తన సొంత అవసరాల నిమిత్తం పది, ఇరవై, యాభైలు చొప్పున వాడుకోవడం, జీతాలు అందిన తరువాత వాటిని మరలా డిపాజిట్ చేయడం జరుగుతోంది. ఈనేపథ్యంలో సుమారు రూ.12 లక్షల వరకు బకాయి పడ్డారు. దీనిని తిరిగిచేల్లించేందుకు డబ్బులు లేకపోవడంతో పక్కాప్రణాళికతో ఏటీఎంను కాల్చిస్తే మనం డబ్బులు కట్టనవసరం లేదనే ఉద్దేశంతో ఈ సంఘటనకు పాల్పడ్డారు. క్రైంటీమ్ సీసీ పుటేజీల ఆధారంగా నిందితులను గాలించి పట్టుకోవడం జరిగిందన్నారు. వీరిని అదుపులోకి తీసుకొవడంతో పాటు వారి వద్ద నుంచి ఆ డబ్బులతో కొనుగోలు చేసిన కారు, సెల్‌ఫోన్లు, బట్టలను స్వాధీనం చేసుకొని కోర్టుకు తరలించడం జరిగిందని తెలిపారు.

బాలికపై అత్యాచారం కేసులో...

ఒడిశా వాసిపై పోక్సో కేసు నమోదు

సర్పవరం జంక్షన్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఒడిశాలోని బంధువుల ఇంటికి వెళ్లిన మైనర్ బాలికకు పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి అత్యాచారం చేయడమే కాకుండా, బ్లాక్ మెయిల్‌కి పాల్పడుతున్న వ్యక్తిపై సర్పవరం పోలీసులు గురువారం పోక్సో కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలిలా వున్నాయి. కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం సూర్యా రావుపేటకు చెందిన మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన 17 ఏళ్ల బాలిక ఇంటర్ చదువుతోంది. ఎనిమిది నెలల కిందట ఒడిశాలోని పూరీలో గల బంధువుల ఇంటికి వెళ్లింది. ఆ సమయంలో అదే ప్రాంతంలో ఉంటున్న ఒడిశా వాసి కుక్కల దుర్యోధనుడితో పరిచయం ఏర్పడింది. అతని పెళ్లి చేసుకుంటానని చెప్పి సదరు మైనర్ బాలికపై జనవరిలో కాకినాడ రూరల్ రమణయ్యపేట మురళీధర్‌నగర్‌లో ఉన్న ఓ లాడ్జికి రప్పించుకుని అత్యాచారానికి పాల్పడ్డా డు. అనంతరం ఆ సమయంలో తీసిన ఫొటో లతో బ్లాక్ మెయిల్‌కి పాల్పడటమే కాకుండా మరోసారి సదరు లాడ్జికి రావాలని వేధింపులకు గురిచేస్తున్నాడు. నిందితుడి వేధింపులు తట్టుకోలేని బాధితురాలు కుటుంబ సభ్యులకు జరిగిన విషయం చెప్పడంతో బుధవారం సర్పవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్‌హెచ్‌వో బి. పెద్దిరాజు వెళ్లి సదరు లాడ్జిని పరిశీలించి విచారణ చేపట్టారు. దీనిపై హోటల్ తాలూకా రికార్డులు, అనుమతి పత్రాలు, సీసీ పుటేజీలను పరిశీలించాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు. నిందితుడిపై పోక్సో యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు. బాధితురాలిని వైద్యపరీక్షల నిమిత్తం జీజీహెచ్‌కు తరలించారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

- పోలీసు కేసు నమోదు



గోపాలకృష్ణ(ఫైల్)

ఉప్పలగుప్తం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): భీమనపల్లి పంచాయతీ భట్టుపాలెంకు చెందిన మోటూరి గోపాలకృష్ణ (35) మోటారుకు వైరు మార్చే క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గురువారం కేసు నమోదు చేసి, మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించినట్టు ఎస్‌ఐ సీహెచ్ రాజేష్ తెలిపారు.

రూ.50వేలు విరాళం

అంతర్వేది, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి) :అంతర్వేదిలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామి దర్శనం అనంతరం నిత్యాన్నదాన పథకానికి లక్కవరం గ్రామానికి చెందిన పల్లపోతు నాగేశ్వరరావు, వారి కుటుంబ సభ్యులు రూ.50,116 విరాళంగా అందించారు. విరాళ దాతలకు స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందించారు.

ప్రతి ఇంటికీ తాగునీరు : ఎమ్మెల్యే దేవ



సఖినేటిపల్లిలంకలో వాటర్‌ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

అంతర్వేది, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): సఖినేటి పల్లిలంక గ్రామంలో ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మంజూరు చేసిన పర్యావరణ పరిహార నిధులు రూ.32 లక్షలతో నిర్మించిన వాటర్‌ట్యాంక్‌ను ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 40వేల సామర్థ్యం గల తాగునీరు వాటర్ ట్యాంక్ లంక గ్రామవాసులకు దాహార్తిని తీరుస్తుందన్నారు. ఏడాది కాలంలో రాజోలు నియోజకవర్గంలో అనేక వాటర్ ట్యాంకులు నిర్మించుకున్నామని, తద్వారా చాలా గ్రామాలకు పూర్తి స్థాయిలో తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. వాటర్‌ట్యాంకుల నిర్మాణం అవసరం ఉందని, వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ప్రతి ఇంటికి నీరు అందిస్తామని ఎన్నికల ఇచ్చిన హామీని జలజీవన్ మిషన్, సెంట్రల్ డెల్టా వాటర్‌గ్రిడ్, ఎన్‌జీటీ ద్వారా త్వరలో నిర్మాణాలు చేపడతామన్నారు. 2025లో గడువు ముగుస్తున్నా జలజీవన్‌మిషన్ అధికారులకు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కు ఉన్న సాన్నిహిత్యంతో రాష్ట్రంలో మరో రెండేళ్ల ఈమిషన్‌ను పొడిగించారన్నారు. కార్యక్రమంలో గుండుబోగుల పెద్దకాపు, గెడ్డం మహాలక్ష్మీ ప్రసాద్, సర్పంచ్ రేవూరి రాజేశ్వరి, ఎన్‌ఆర్‌ఐ ఎనుమల వెంకటపతిరాజా, గునిశెట్టి రామ్‌ంజీ, పడాల శంకర్, కిషోర్, ముచ్చర్ల వెంకటేష్, కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ చేనేత దినోత్సవం

వీవీమెరక వీవర్స్ కమ్యూనిటీహాల్‌లో జరిగిన జాతీయ చేనేత దినోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం చేనేత కార్మికులకు ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 50ఏళ్ల నిండినా ప్రతి చేనేత కార్మికుడికి 2024 ఏప్రిల్ నుంచి రూ.4వేలు పింఛన్ ఇస్తుందన్నారు.అర్హత కల్గిన ప్రతి చేనేత కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, త్రిఫ్ట్ ఫండ్ పథకం ద్వారా అనేక మందికి లబ్ధి చేకూరుతుం దన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, చేనేత కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన

మామిడికుదురు, ఆగస్టు7(ఆంధ్రజ్యోతి): మామిడికుదురు దీప్తి కళాశాలలో ఐఎంఐబీ ఆధ్వర్యంలో గురువారం జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఆరు కంపెనీలు పాల్గొన్న మేళాకు 120మంది నిరుద్యోగులు హాజరుకాగా 70మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. ఎంపికైన వారందరికి అమలాపురం పరిసర ప్రాంతాల్లోనే ఉద్యోగం కల్పించినట్లు ఐఎంఐబీ డైరెక్టర్ అభిరామ్ తెలిపారు. దీప్తి కళాశాల కరెస్పాండెంట్ డీవీవీ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ ఎం.రంగారావు, ప్రతినిధులు సాగర్, జాన్ పాల్గొన్నారు.

రక్తహీనత నివారణకు డీవార్మింగ్ మాత్రల పంపిణీ

అంబాజీపేట, ఆగస్టు7(ఆంధ్రజ్యోతి): రక్తహీనత నివారణకు డీవార్మింగ్ మాత్రలను అన్ని పాఠశాలలకు అందజేస్తామని పీహెచ్‌సీ వైద్యాధికారి కేఎన్ శ్రీనివాస్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డీవార్మింగ్ డే పోస్టర్లను ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. వైద్యాధికారి మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రంలో, పాఠశాల, కళాశాలల విద్యార్థులకు డీవార్మింగ్ మాత్రలను పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఏఎల్ నరసింహం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వదేశీ ఉద్యమానికి నాంది పలికిన ఘనత చేనేతదే





బండారులంకలో జాతీయ చేనేతసభలో ప్రసంగిస్తున్న జాయింట్ కలెక్టర్ నిశాంతి , మహిళా చేనేత కళాకారులను సత్కరించిన జేసీ నిశాంతి, ఆర్డీవో మాధవి

- జాయింట్ కలెక్టర్ నిషాంతి
- ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

అమలాపురం రూరల్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): దేశ స్వాతంత్రోద్యమంలో స్వదేశీ ఉద్యమానికి నాంది పలికిన ఘనత చేనేతదేనని జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి పేర్కొన్నారు. విదేశీ వస్తువులను బహిష్కరించి స్వదేశీ వస్త్రాలను మాత్రమే ధరించాలని నాడు మహాత్మా గాంధీ ఇచ్చిన పిలుపు ఎందరిలోనూ స్వదేశీ స్ఫూర్తిని నింపిందన్నారు. దేశ వారసత్వ సంపదగా నిలిచిన చేనేత పరిశ్రమ గొప్పదనాన్ని భవిష్యత్ తరాలకు తెలియచేసేందుకు 2015 నుంచి కేంద్ర ప్రభుత్వం జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. బండారులంకలో గురువారం జాతీయ చేనేత దినోత్సవాన్ని శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్టీ చింతా శంకర మూర్తి, టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు పిచ్చిక శ్యామ్ అధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జేసీ నిషాంతి మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుంటూ నూతన డిజైన్లతో చేనేత రంగాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలన్నారు. చేనేత దినోత్సవం రోజున బండారులంకలో నేసిన చేనేత చీరను ధరించడం ఎంతో ఆనందంగా ఉందని కార్మికుల హర్షధ్వానాల మధ్య ఆమె అన్నారు. మరో అతిథిగా హాజరైన ఆర్డీవో కొత్త మాధవి మాట్లాడుతూ శరీరం ఆరోగ్యవంతంగా ఉండేందుకు, హుందాతనంగా కనిపించేందుకు చేనేత వస్త్రాలే ఎంతో మేలు అన్నారు. చేనేత రంగానికి రాష్ట్ర ప్రభుత్వం 200యూనిట్లు విద్యుత్‌ను ఉచితంగా ప్రకటించిందన్నారు. జీఎస్టీ భారాన్ని సైతం ప్రభుత్వమే భరిస్తుందని ప్రకటించడంతో కార్మికులకు ఎంతో మేలు చేరూరుతుందని చెప్పారు. స్థానికంగా తయారైన చేనేత చీరలను, చిలపనూతలు వడికే రాట్నాన్ని పరిశీలించారు. చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలోని 7మంది మహిళా చేనేత కళాకారులను జాయింట్ కలెక్టర్ నిషాంతి, ఆర్డీవో మాధవి దుశ్శాలువాలు కప్పి చిలప నూలు దండలతో సత్కరించారు. ఆయా కళాకారులకు నిత్యావసర సరుకుల కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ పలివెల అశోక్‌ప్రసాద్, సర్పంచ్ పెనుమాల సునీత, మాజీ ఎంపీటీసీలు ఆశపు రామలింగేశ్వరరావు, మాడా మాధవి, యాళ్ల సుబ్బలక్ష్మి, సొసైటీ మాజీ అధ్యక్షుడు పుత్సల వరదరాజులు, చందన శంకరరావు, కడలి వెంకటేశ్వరరావు, బొక్కా సారధి, నాయకులు బళ్ల వెంకటేశ్వరరావు, కొండా శ్రీనను, ఇసుమర్తి సతీష్, నక్కిన విజయలక్ష్మి, బండి సుబ్బారావు, కాశిన బాబీ, ఉందుర్తి జీవరత్నం, చింతపట్ల మోహన్, కండిబోయిన సూర్య పాల్గొన్నారు.

దివ్యాంగ పిల్లలకు మెడికల్ అసెస్‌మెంట్ క్యాంపు



దివ్యాంగ పిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ముమ్మిడివరం, ఆగస్టు7(ఆంధ్రజ్యోతి): జిల్లా సహిత విద్య ఆధ్వర్యంలో ముమ్మిడివరం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం దివ్యాంగ విద్యార్థులకు మెడికల్ అసెస్‌మెంట్ క్యాంపు నిర్వహించారు. ముమ్మిడివరం, ఐ.పోలవరం, కాట్రేనికోన మండలాలకు చెందిన దివ్యాంగ పిల్లలు 74మంది హాజరయ్యారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాల కోసం వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారి నుంచి ఉపకరణాలు కోసం దరఖాస్తులు స్వీకరించారు. ముమ్మిడివరం మండలం నుంచి 30, కాట్రేనికోన మండలం నుంచి 24, ఐ.పోలవరం మండలం నుంచి 20మంది హాజరయ్యారు. కార్యక్రమంలో సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్టు అధికారిణి జి.మమ్మి, జిల్లా సహిత విద్యా సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ, సీఎంవో బొరుసు సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గర్భకోశ వ్యాధులపై రైతులకు అవగాహన అవసరం



రైతులకు మందులు అందజేస్తున్న జిల్లా పశువైద్యశాఖ అధికారి వెంకట్రావు

పి.గన్నవరం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): గర్భకోశ వ్యాధుల నివారణ చర్యలపై పాడిరైతులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి కె.వెంకట్రావు తెలిపారు. గంటిపెదపూడి శివారు బూరుగులంకలో మండపేట ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే అవగాహన కార్యక్రమాలను ప్రతి పాడిరైతు వినియోగించుకోవాలన్నారు. దూడల నట్టల నివారణ, గర్భకోశ వ్యాధులు, నివారణ అంశాలపై పాడి రైతులకు ఆయన అవగాహన కల్పించారు. 50 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స, 20దూడలకు నట్టల నివారణ చికిత్స మందులు అందించారు. కార్యక్రమంలో మండపేట ట్రైనింగ్ సెంటర్ జేడీ వెంకటేష్, పి.గన్నవరం ఏడీ డాక్టర్ విజయారెడ్డి, మండల పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్‌చైతన్య, డి.మనోజ్, ఏడీ నాగమణి, డాక్టర్ అనిల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థుల కోసం 'వీరమల్లు' చిత్రప్రదర్శన



ముమ్మిడివరం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): సనాతన ధర్మాన్ని ప్రతిబించేలా ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రాన్ని ముమ్మిడివరం మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల కోసం ప్రత్యేక ప్రదర్శన చేశారు. ముమ్మిడివరం వీపీసీ శ్రీకృష్ణా థియేటర్‌లో గురువారం విద్యార్థినుల కోసం ఏర్పాటుచేసిన స్పెషల్ షోకు కళాశాల కరస్పాండెంట్ గంధం శ్రీరామమూర్తి, గణేశుల బ్రహ్మానందం సమక్షంలో అధిక సంఖ్యలో తరలివచ్చి చిత్రాన్ని తిలకించారు. సనాతన ధర్మం ప్రతిబించేలా ఇటువంటి చిత్రాలు విద్యార్థుల కోసం షో ప్రదర్శించడం మంచి ప్రయోజనం ఉంటుందని పలువురు వ్యాఖ్యానించారు.

పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

కాట్రేనికోన, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు హెచ్‌ఎంలు కృషి చేయాలని సమగ్రశిక్ష ఏపీసీ జి.మమ్మీలు అన్నారు. చెయ్యేరు ఇంజనీరింగు కళాశాలలో నాలుగు రోజులు నిర్వహించిన మూడో విడత స్కూల్ లీడర్‌షిప్ కార్యక్రమం గురువారం ముగిసింది. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కల్గించే విధంగా తరగతి లక్ష్యాలను సాధించాలని ఆమె పిలుపునిచ్చారు. మూడో విడతలో 108మంది హెచ్‌ఎంలకు శిక్షణ ఇచ్చినట్టు సమగ్రశిక్ష ఏఎంవో, ట్రైనింగ్ కోఆర్డినేటర్ పి.రాంబాబు తెలిపారు. మాస్టర్ ఫెసిలిటేటర్స్ పి.శ్రీనివాసు, చిట్టినీడి నిరంజని, ఎస్.సత్యకృష్ణ, ఎస్.ముత్యాలరావు, ఎ.రామచంద్రరావు, కె.శ్రీరామకృష్ణలను సన్మానించారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు బీవీవీ సుబ్రహ్మణ్యం, వైవీవీ సత్యనారాయణ, పార్ట్ టైమ్ ఇనస్ట్రక్టర్లు కేవై మౌనిక, సీహెచ్ మంగాదేవి, వి.తేజ, సిరిరాయల్, ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సివిల్ ఇంజనీరింగు విభాగంలో కార్యశాల

కాట్రేనికోన, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): శ్రీనివాసా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సివిల్ విభాగం ఆధ్వర్యంలో డీజీపీఎస్ ఉపయోగించి ఆధునిక సర్వే పద్ధతులు అంశంపై గురువారం కార్యశాల నిర్వహించారు. సంస్థ కార్యదర్శి డీవీఎస్ఎస్ వర్మ కార్యశాలను ప్రారంభించారు. ఆల్‌టెర్రా సొల్యూషన్స్ ప్రతినిధి ఆర్.గోపికిషోర్ డీజీపీఎస్ పరికరాన్ని ఉపయోగించి ఆధునిక సర్వే పరిశోధనపై వివరించారు. ప్రత్యక్ష డెమో ద్వారా క్షేత్ర స్థాయిలో పరికరాన్ని ఉపయోగించి చూపించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె. సురేష్‌బాబు, ఎస్. చక్రవర్తి పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై కమిషనర్‌కు నివేదిక



కమిషనర్‌కు నగరపంచాయితీలో ప్రజల సమస్యలను వివరిస్తున్న సీపీఎం నాయకులు

ముమ్మిడివరం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం నగరపంచాయతీ పరిధిలో పలు వార్డుల్లో సీపీఎం నాయకులు గురువారం పర్యటించారు. జీఎంసీ బాలయోగిం కాలనీలో సీసీ రోడ్లు నిర్మాణం జరగలేదని, సీసీ రోడ్లు నిర్మాణం అసంపూర్తిగా వదిలేయడంతో వర్షం వచ్చినప్పుడు నీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం నాయకులు నగరపంచాయతీ కమిషనర్ పి.రవివర్మ దృష్టికి తీసుకువెళ్లారు. వీధి శివారు డ్రైన్ నిర్మించక పోవడంతో వర్షా కాలం ముంపు సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు, పాములు, విషపురుగులు సంచారం ఎక్కువగా ఉందన్నారు. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. పారిశుధ్య సమస్య కూడా అంతంత మాత్రంగానే ఉందన్నారు. వాహనం మరమ్మతులకు గురికావడంతో డస్ట్‌బిన్లలో చెత్త తొలగించకపోవడంతో చెత్త కుళ్లి పోయి దుర్వాసన వెలువడుతుందన్నారు. వాటిని పారిశుధ్య కార్మికులు చేతులతో తొలగించడానికి ఇబ్బంది పడతున్నారన్నారు. గంజా వారిమెరకలో త్రాగునీరు సరఫరా లేక అక్కడ ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. రామ్‌జీ నగర్‌లో కుళాయి ద్వారా సరఫరా అవుతున్న త్రాగునీరు ప్రజలకు సరిపోక ఇబ్బంది పడుతున్నారని, నగర పంచాయతీ పరిధిలో వీధి దీపాలు వెలగక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈసమస్యలను సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జి.దుర్గాప్రసాద్, పాము బాలయ్య, సఖిలే సూర్యనారాయణ, దొమ్మేటి వీరరాఘవులు, పెయ్యల దుర్గాప్రసాద్‌లు కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి కమిషనర్ హామీ ఇచ్చారు.

వినాయక చవితి ఉత్సవాలకు శ్రీకారం



అయినవిల్లిలో వినాయక చవితికి పందిరి రాట ముహూర్తం చేస్తున్న ఎమ్మెల్యే, ఈవో

అయినవిల్లి, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): కోరిన కోర్కెలు తీర్చే శ్రీఅయినవిల్లి సిద్ధివినాయక ఆలయంలో చవితి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. స్థానిక ఆలయంలో ఉదయం ఉత్సవ అంకుర్పారణ పందిరిరాట ముహూర్తం చేశారు. కార్యక్రమంలో పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చవితి ఉత్సవ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం భక్తులకు ఉచిత మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, సర్పంచ్ కాకర శ్రీనివాస్, నాయకులు పోలిశెట్టి రాజేష్, ఆలయ ఈవో అల్లు వెంకట దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ చేనేత కార్మిక దినోత్సవం

మామిడికుదురు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): అప్పనపల్లిలో జాతీయ చేనేత కార్మిక దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. షొడేశ్వరి దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలువురు చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. ప్రస్తుత పరిస్థితులల్లో చేనేత రంగం గడ్డు పరిస్థితుల్లో ఉందని, ప్రభుత్వం ఆదుకోవాలని సంఘ అధ్యక్షుడు పిచ్చుక పోలిశెట్టి, మాజీ సర్పంచ్ పిచ్చుక చిన్న కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పిచ్చుక శ్యామ్, బళ్ల వెంకటేశ్వరరావు, కడి శ్రీను, పడవల వెంకటరత్నం, ఉమమూలేశ్వరస్వామి తదితరులు పాల్గొన్నారు.

మధుసూదన్‌కు మాతృ వియోగం

యానాం, ఆగస్టు7(ఆంధ్రజ్యోతి): యానాం లిక్కర్ మర్చంట్ ప్రతినిధి చలసాని మధుసూదనరావు (గోల్డెన్‌ఎంటర్ ప్రైజెస్ మధు)కు మాతృ వియోగం కలిగింది. మధుసూదన్ మాతృమూర్తి పార్వతి (78) గురువారం తుదిశ్వాస విడిచారు. పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, యానాం లిక్కర్ మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు ప్రముఖులు పార్వతమ్మ పార్థివ దేహనికి నివాళులర్పించారు.

కారు ఢీకొని ఒకరికి తీవ్రగాయాలు

ముమ్మిడివరం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని అనాతవరం పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడారు. మోటార్‌సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తిని కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడటంతో ఆయనను ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారి వివరాలు తెలియాల్సి ఉంది.

ఆర్టీసీ ఆస్తుల ప్రైవేటీకరణపై నిరసన



అమలాపురం డిపోలో యునైటెడ్ వర్కర్స్ యూనియన్ కార్మికుల నరసన

అమలాపురంరూరల్, ఆగస్టు(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ ఆస్తులను ప్రవేటుపరం చేసే దిశగా తీసుకుంటున్న చర్యలను నిరసిస్తూ నినాదాలు చేశారు. ఆర్టీసీ ఆస్తులను కార్పొరేట్‌కు లీజుకు ఇవ్వడానికి నిరసిస్తూ గురువారం అమలాపురం డిపో ఎదుట యునైటెడ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. విజయవాడ గవర్నర్ పేట-2 డిపో స్థలాన్ని లూలూమాల్‌కు కేటాయించడానికి విడుదల చేసి జీవో నెంబరు 137ని వెంటనే రద్దు చేయాలని, ఆర్టీసీ స్థలాలను ప్రైవేటు సంస్థలకు ఇవ్వడం మానుకోవాలని, ఆర్టీసీని ప్రజల అవసరాలకు అనుగుణంగా నిర్వహించాలని నినాదాలు చేశారు. నిరసనలో జిల్లా సెక్రటరీ వి.గణపతి, డిపో సెక్రటరీ కె.రవికుమార్, డిపో ప్రెసిడెంట్ ఆర్.నారాయణరావు, కోటేశ్వరరావు, కెజిఎస్.మూలయ్య, కెఎస్.నారాయణ పాల్గొన్నారు.

తల్లి పాలే పిల్లలకు శ్రేయస్కరం

- ఇన్‌చార్జి డీఆర్వో మాధవి



తల్లిపాల వారోత్సవాల ముగింపు ర్యాలీలో డీఆర్వో మాధవి, ఇతర అధికారులు

అమలాపురం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరమని ఇన్‌చార్జి డీఆర్వో కె.మాధవి అన్నారు. మొదటి టీకాలా తల్లి పాలు పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుందన్నారు. తల్లి పాల వారోత్సవాలను పురస్కరించుకుని చివరి రోజు గురువారం ఆర్డీవో కార్యాలయం నుంచి నల్లవంతెన వరకు నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల ర్యాలీని ఆర్డీవో కార్యాలయం వద్ద డీఆర్వో ప్రారంభించారు. పుట్టిన పిల్లలకు తల్లి పాలు అమృతంతో సమానమని పేర్కొన్నారు. ఈప్రాముఖ్యతను గుర్తించి ప్రతి గర్భిణి తల్లిపాల సంస్కృతిని కొనసాగించేలా చూడాలన్నారు. ఈర్యాలీలో అదనపు డీఎంహెచ్‌వో భరతలక్ష్మి, ఐసీడీఎస్ పీడీ శాంతికుమారి, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాఖీ వేడుకలు



అమలాపురం రూరల్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): కామనగరువు ఆదిత్య పాఠశాలలో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. అన్నా చెల్లెల్ల అనుబంధానికి గుర్తుగా ప్రతి సంవత్సరం శ్రావణ పౌర్ణమి రోజున ఈపండును జరుపుకుంటారని ప్రిన్సిపాల్ రామ్‌ప్రసాద్ తెలిపారు. బాలురకు బాలికలు రాఖీలు కట్టి సోదర భావాన్ని చాటారు. విద్యార్థినీ విద్యార్థులు రాఖీ రూపంలో నిలబడి సోదర భావాన్ని చాటారు. విద్యార్థులను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్.శృతిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ వీఎస్‌వీఎస్ చలపతిరావు, స్కూలు ప్రిన్సిపాల్ రామ్‌ప్రసాద్, వైస్‌ప్రిన్సిపాల్ లక్ష్మీసుధ పాల్గొని అభినందించారు.

'ఏరియా ఆసుపత్రిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తా'



అమలాపురం రూరల్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): అమలాపురం ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. గురువారం ఏరియా ఆసుపత్రిని ఆయన పరిశీలించారు. ఆసు పత్రి వైద్యులు, సిబ్బందితో సమావేశమయ్యారు. సిబ్బంది కొరత తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో వలవల శివరావు, దున్నాల దుర్గ పాల్గొన్నారు.

ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు

మామిడికుదురు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): మొహర్రం సంతాప దినాల్లో భాగంగా నిర్వహించే హుస్సేన్ జిందాబాద్ వాక్‌ను బుధవారం రాత్రి ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తొలుత నగరంలోని పెద పంజీషా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం జాతీయ పతాకాలు, నల్ల జెండాలతో భారీఊరేగింపు నిర్వహించారు. నగరం రెండో రోడ్డు మీదుగా ఊరేగింపు మామిడికుదురు, పాశర్లపూడి, కొండాలమ్మ చింత మీదుగా పాశర్లపూడి దర్గా వరకు ఈవాక్ సాగింది. అధిక సంఖ్యలో చిన్నారులు, పెద్దలు, మహిళలు నల్లదుస్తులు ధరించి పాల్గొన్నారు. ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఈవాక్‌లో పాల్గొని కొంత దూరం ముస్లింలతో నడిచి వారికి సంఘీభావం తెలిపారు. మామిడికుదురు నుంచి పాశర్లపూడి వరకు వాక్‌లో పాల్గొన్న భక్తులకు హిందువులు, ముస్లింలు సీతలపానియాలు, మజ్జిగ, పులిహోర పొట్లాలు, స్వీట్లు అందజేశారు. ఈవాక్ అలందార్ అబ్బాస్, కేఎం రజారజ్వీ, నూరేయిన్ అబ్బాస్ ఆధ్వర్యంలో జరిగింది.

నాటు తుపాకీతో వ్యక్తి అరెస్టు

అల్లవరం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): రెల్లుగడ్డలో నాటుతుపాకితో పక్షులు వేటాడుతున్న వ్యక్తిని ఎస్ఐ డి.సంపత్‌కుమార్ అరెస్టుచేసి నాటుతుపాకిని స్వాధీనం చేసుకున్నారు. ఉప్పలగుప్తం మండలం ఎస్.యానాం గ్రామానికి చెందిన పత్తి హనుమంతు అనుమతులు లేకుండా పక్షులు వేటాడుతూ, నాటుతుపాకి కలిగి ఉన్నందున అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రాక్టీస్ చేసిన చోటే సన్మానం



కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థులను సత్కరిస్తున్న డీఎస్పీ ప్రసాద్

అమలాపురం రూరల్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): కానిస్టేబుళ్లుగా ఎంపిక కావాలని నిరంతరం ప్రాక్టీస్ చేసిన అమలాపురం ఎస్కెబీఆర్ కళాశాల క్రీడా ప్రాంగణంలోనే గురువారం ఎంపికైన అభ్యర్థులను డీఎస్పీ టీఎస్ ఆర్కే.ప్రసాద్ ఘనంగా సత్కరించారు. క్రీడా ప్రాంగణంలో పరుగు, లాంగ్ జంప్, ప్రాక్టీస్ చేసిన జె.ప్రశాంత్, డి.సాయి, పీవీ.ప్రవీణ్, జె.నాగమణి, జె.మౌనిక, ఎ.మదుబాబులు కానిస్టేబుల్స్‌గా ఎంపికయ్యారు. వారిని సఫక్తక్ర జిల్లా అధ్యక్షుడు జవ్వాది తాతబాబు, ఆర్టీసీ డిపో మేనేజర్ చల్లా సత్యనారాయ ణమూర్తి, అధ్వర్యంలో దుశ్శాలువాలు కప్పి సత్కరించారు.

డ్రైన్‌లో పడి మత్స్యకారుడి మృతి

అల్లవరం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ఎస్.రామేశ్వరం వద్ద పొందినదిపాయ డ్రైన్‌లో పీతల వేటాడుతూ ప్రమాదవశాత్తు పడిపోయి మత్స్యకారుడు మృతి చెందారు. కాట్రేనికోన మండలం కందికుప్ప గ్రామానికి చెందిన కొప్పాడి మహేష్(36) ఎస్.రామేశ్వరంలో ఈనెల 5న పొందినదిపాయలో పీతలు వేటాడుతూ డ్రైన్‌లో పడి మృతి చెందాడని అల్లవరం ఎస్ఐ బి.సంపత్‌కుమార్ తెలిపారు. మహేష్ కోసం వేతకగా శవమై కనిపించాడని భార్య కొప్పాడి మంగ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంపత్‌కుమార్ తెలిపారు.

ఆసుపత్రి అభివృద్ధికి రూ.1.20 కోట్లతో ప్రతిపాదనలు



పి.గన్నవరం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): పి.గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని రూ.కోటి నిధులతో అభివృద్ధి చేస్తున్నట్లు ఇటీవల ఎమ్మెల్యే గిడ్డి సత్య నారాయణ ప్రకటించారు. ఆసుపత్రిలో యంత్రపరికారాలు, ఫర్నీచర్ కోసం రూ.1.20కోట్లు నిధులు అవసరమని ప్రతిపాదనలను ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ యు.రాఘవేంద్రరావు సిద్ధం చేశారు. ప్రతిపాదనలను గురువారం ఎమ్మెల్యే గిడ్డికి అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం మొత్తానికి రూ.5కోట్లు ఓఎన్‌జీసీ నిధులు రానున్నాయన్నారు. వీటిలో రూ.కోటి నిధులతో ఆసుపత్రి అభివృద్ధి చేస్తామన్నారు. మిగిలిన నిధులను నియోజకర్గంలో అత్యవసర మౌలిక సదుపాయాలు కోసం ఖర్చు చేస్తామన్నారు.

'డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు క్షమాపణ చెప్పాలి'

అల్లవరం, ఆగస్టు7(ఆంధ్రజ్యోతి): రాష్ట్రాభివృద్ధికి కృషిచేస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను విమర్శించిన వైసీపీ ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ క్షమాపణ చెప్పాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. కూటమి పాలనకు పవన్‌కళ్యాణ్ పాలేరుతనం చేస్తున్నారని ఇజ్రాయిల్ ఆరోపించడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నీతినిజాయితి కలిగిన పవన్‌కళ్యాణ్‌ను విమర్శించిన ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ తన స్థాయి ఎంటో తెలుసుకోవాలని జనసేన నాయకులు రొక్కాల నాగేశ్వరరావు, రేళ్ళ శ్రీని వాస్, ఐలా వెంకట నాగేశ్వరరావు, చింతం శ్రీను, అడపా సాయి, యేడిద గణేష్, కలిగినీడి నరసింహ, ముత్యాల అజయ్ హితవు పలికారు.

అంబాజీపేట, (ఆంధ్రజ్యోతి): డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను విమర్శించిన వైసీపీ ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ బహిరంగ క్షమాపణ చెప్పాలని జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. అంబాజీపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు.పవన్‌కల్యాణ్‌ను విమర్శించే స్థాయి ఇజ్రాయిల్‌కు లేదన్నారు. ఇజ్రాయిల్ గతంలో ఏం పనిచేసేవారో గుర్తుచేసుకోవాలన్నారు. పవన్‌కల్యాణ్‌కు బహిరంగ క్షమాపణ చెప్పకుంటే ఇజ్రాయిల్ ఏకార్యక్రమంలో పాల్గొన్నా జనసైనికులు అడ్డుకుంటారని హెచ్చరించారు.

విద్యా పరికరాలు బహూకరణ



ముమ్మిడివరంలో విద్యా పరికరాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ముమ్మిడివరం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం బల్లగేటు సెంటర్ వైదిన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు గురువారం విద్యా పరికరాలను పంపిణీ చేశారు. గుర్రాల రక్షిత్ వెంకటశ్రవణ్ జన్మదిన సందర్భంగా స్కూల్‌లోని విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ తదితర విద్యా పరికరాలను అందజేశారు. ముఖ్యఅతిథులుగా అమలాపురానికి చెందిన సామాజిక సేవకురాలు, వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు జల్లి సుజాత, రాష్ట్ర అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార సెక్రటరీ మెండి కమల పాల్గొన్నారు. టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గొల్లపల్లి గోపి, జనకల్యాణ్ సంస్థ మేనేజర్ జి.శ్రీనివాస్, కవిత, రామకృష్ణ, రమణి, పుష్ప, భవానీ, ప్రణవి, రూపవాణి, అంజిబాబు రాణి పాల్గొన్నారు.

ఎంపీటీసీకి సతీ వియోగం

మామిడికుదురు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): భార్య వియోగంతో బాధపడుతున్న లూటుకుర్రు టీడీపీ ఎంపీటీసీ నామన వెంకటేశ్వరరావును పలువురు టీడీపీ నాయకులు పరామర్శించారు. ఎంపీటీసీ భార్య పద్మ భౌతికగాయంపై జడ్పీ మాజీ చైర్మన్ నామన రాంబాబు పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. సర్పంచ్ అడబాల తాతకాపు, ఉపసర్పంచ్ కోట బ్రహ్మానందం, నాయకులు మొల్లేటి శ్రీనివాస్, బోణం బాబు, వర్ధినీడి బాబ్జి, మెండా బాబ్జి తదితరులు పరామర్శించి సానుభూతి తెలిపారు.

మండపేట

• కొత్తపేట • మండపేట • రామచంద్రపురం



వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో అష్టోత్తర పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

కిటకిటలాడిన వాడపల్లి ఆలయం

ఆత్రేయపురం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి గురువారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీ నెలకొంది. నోము ఆచరించిన భక్తులు అష్టోత్తర పూజలు, నిత్య కల్యాణాలు జరిపారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులు అన్న ప్రసాదంలో పాల్గొన్నారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.4,02,077 వచ్చినట్టు ఉపకమిషనరు, ఈవో నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. వకుళమాత అన్నదాన

ఆదాయం రూ.4.02 లక్షలు

భవన నిర్మాణానికి కాకినాడకు చెందిన వేల్పూరి మురళీ సురేష్, భువనేశ్వరి దంపతులు రూ.1,50,116 విరాళం ఇచ్చారు. రావులపాలానికి చెందిన మల్లిడి నాగవెంకటఫణికుమార్‌రెడ్డి, శ్రీలక్ష్మి దంపతులు రూ.27వేలు విరాళం అందజేశారు. దాతలకు ఆలయ ఈవో స్వామివారి చిత్రపటంతో పాటు ప్రసాదం అందజేశారు.

ఓహో మేఘమాల...

ఆత్రేయపురం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంపై గురువారం అందమైన దృశ్యం ఆవిష్కృతమైంది. చిరుజల్లులు, ఆకాశంలో కారుమబ్బులు కురుస్తున్న సమయంలో చల్లని వాతావరణం మధ్య ఆలయంపై నీటిమేఘాలు అలుముకున్నాయి. ఆలయానికి వచ్చిన భక్తులు ప్రకృతి రమణీయ దృశ్యాన్ని తమ ఫోన్లలో బంధిస్తూ సందడి చేశారు.



వాడపల్లి వెంకన్న ఆలయంపై కమ్ముకున్న నీలిమేఘాలు

ప్లాస్టిక్ జెండా వద్దు.. పేపర్ జెండా బెస్ట్

ఆత్రేయపురం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ర్యాలి మండల పరిషత్ ప్రధాన ఫౌండేషన్ పాఠశాలలో గురువారం హెచ్‌ఎం చింతా శ్యామ్ కుమార్ సమక్షంలో 1, 2 తరగతుల విద్యార్థులు ప్లాస్టిక్ జెండా వద్దు.. పేపర్ జెండా బెస్ట్ అంటూ 79వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా 79 పేపర్ జెండాలను 79 నిమిషాల్లో తయారు చేశారు. అనంతరం విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ప్రజలకు ఇంటింటా పంపిణీ చేశారు.



ర్యాలి ప్రాథమిక పాఠశాలలో పేపర్ జెండాలు తయారు చేస్తున్న చిన్నారులు

రామచంద్రపురంలో హర్‌ఘర్ తిరంగా అభియాన్

రామచంద్రపురం (ద్రాక్షారామ), (ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం పట్టణంలో బీజేపీ నాయకులు హర్‌ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు దునే శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలు బూత్‌లలో హర్‌ఘర్ తిరంగా నిర్వహించారు. ఆగస్టు 15న ప్రతి ఇంట్లో జాతీయ జెండా ఎగురవేయాలని బీజేపీ నాయకులు కొట్టువాడ హరిబాబు, యాండ్ర బుల్లబ్బులు, సలాది సతీష్‌నాయుడు, కులపాకుల వెంకట రమణ, కృష్ణమూర్తి తదితరులు కోరారు.

వెంకట్రావు సేవలు చిరస్మరణీయం



మాట్లాడుతున్న గోవిందరాజు

కె.గంగవరం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): మాల మహానాడు మండల గౌరవ అధ్యక్షుడు కోటి వెంకట్రావు చేసిన సేవలు చిరస్మరణీయం అని వక్తలన్నారు. గురువారం కె.గంగవరంలో ఆయన సంతాప సభను మాల మహానాడు నాయకులు నిర్వహించగా, దీనికి విద్యావేత్త నేతల గోవిందరాజు అధ్యక్షత వహించారు. మాల మహానాడు మండల గౌరవ అధ్యక్షులు పెట్టా శ్రీనివాసరావు, రవ్వా భూషణం, ప్రజాసేన అధ్యక్షుడు కాటే సుబ్రహ్మణ్యం తదితరులు వెంకట్రావు సేవలను గుర్తు చేశారు. తొలుత వెంకట్రావు చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో రామచంద్రపురం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పందు గోవిందరాజు, శేరిలంక ఎంపీటీసీ కొండేపూడి అప్పారావు, మాజీ సర్పంచ్‌లు ఈరెళ్ల రాజు, దున్న అన్నవరం, తరపట్ల ఆనందరావు, బౌద్ధధర్మ వివాహకర్త గిడ్ల వరప్రసాద్, చిల్లి నాగేశ్వరరావు, వెంటపల్లి మధు, బత్తుల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు రాఖీ వేడుకలు

రావులపాలెం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): రావులపాడు జడ్పీ పాఠశాలలో హెచ్‌ఎం మధుసూధనరావు ఆధ్వర్యంలో ముందస్తు రాఖీ వేడుకలు నిర్వహించారు. ఒకరినొకరు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా జరిగే ఏకైక పండుగ రాఖీ అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేఖర్, పీవీ గిరి, శ్యామల కుమారి, వీరవేణి, మేరీ జోన్స్, సత్యవతి, ఆంజనేయులు, వెంకటలక్ష్మి, పద్మజ తదితరులు పాల్గొన్నారు.



రావులపాలెం పాఠశాలలో విద్యార్థులకు రాఖీలు కడుతున్న విద్యార్థినులు

పేదల పెన్నిధి చంద్రబాబు

కొత్తపేట, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): పేదల పెన్నిధి ముఖ్యమంత్రి చంద్రబాబు అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. గురువారం వాడపాలెంలో 9 మంది వైద్యం చేయించుకున్న బాధితులకు రూ.11,89,963 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వాడపాలెంలో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు

మంత్రులను కలిసిన ఎమ్మెల్యే వేగుళ్ల

మండపేట, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఇరిగేషన్ శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు, పౌర సరఫరశాఖా మంత్రి నాదెండ్ల మనోహర్, మున్సిపల్ శాఖా మంత్రి పి.నారాయణలను మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, ఏపీఐడీసీ చైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ గురువారం అమరావతిలో కలిశారు. మండపేట నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష మేరకు నియోజక వర్గాన్ని కోనసీమ జిల్లా నుంచి రాజమహేంద్రవరంలో విలీనం చేయాలని సబ్ కమిటీ సభ్యులైన రామానాయుడు, మనోహర్‌లను కలిసి వినతిపత్రాలు అందజేశారు. దీనికి మంత్రులు ఇద్దరు సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.



మంత్రి నిమ్మల రామానాయుడును కలిసిన ఎమ్మెల్యే వేగుళ్ల, ఏపీఐడీసీ చైర్మన్ లీలాకృష్ణ

బాధితుడికి ఆర్థికసాయం

రావులపాలెం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): కొత్తపేట మండలం అవిడికి చెందిన పప్పుల ఆనందరాజు బిల్డింగ్‌పై నిద్రపోతూ ప్రమాదవశాత్తు జారిపడటంతో తలకు గాయమైంది. వైద్యానికి రూ.4లక్షల వరకు అవుతాయని వైద్యులు తెలపడంతో కుటుంబ సభ్యులు అక్షయ సేవా సంస్థను సహాయం కోరారు. దీంతో సంస్థ నుంచి రూ.10వేలు దండుప్రోలు విజయ రూ.1000, కొండ్రెడ్డి సత్యనారాయణ రూ.1000, మిరియాల సుబ్బరాజు రూ.1000, కె.పావని రూ.500, లంకే వెంకటేశ్వర్లు రూ.500 వెరశి రూ.14వేలను సంస్థ సభ్యులు బాధితుడికి అందజేశారు.



చేనేత కార్మికులకు ప్రభుత్వ వరాలపై హర్షం

రావులపాలెం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): చేనేత కార్మికులకు ప్రభుత్వం వరాలు ప్రకటించడం అభినందనీయమని టీడీపీ బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కాసా విజయ సాగర్, టీడీపీ బీసీసెల్ మండల ప్రధాన కార్యదర్శి దొడ్డిపట్ల నాగచంద్ర అన్నారు. రాష్ట్రంలో చేనేత రంగం అత్యంత ప్రాధాన్యం గల రంగమని వారు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని చేనేత రంగానికి వరాలు ప్రకటించిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

అన్నదాన ట్రస్టుకు విరాళాలు

ఆత్రేయపురం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ర్యాలి కేశవస్వామి ఆలయంలో చేపడుతున్న అన్నదాన పథకానికి ఆకివీడుకు చెందిన సమయమంతుల నాగవెంకట శ్రీనివాస్ రూ.25,116, సమయమంతుల రాజమేథాచౌరీ రూ.10,116, విశాఖపట్నానికి చెందిన బి.విజయసిద్దార్థ ఆలయ అభివృద్ధికి రూ.10,116 విరాళాలు ఇచ్చినట్టు ఆలయ ఈవో బీహెచ్‌వీ రమణమూర్తి తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదంలో పాల్గొన్నారు.

నేడు రామాలయ నిర్మాణానికి భూమిపూజ

రాయవరం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): వెదురుపాక గ్రామంలోని రెడ్ల వీధిలో రామాలయానికి భూమిపూజ నిర్వహించనున్నట్లు రెడ్ల రామాలయం పునర్నిర్మాణ కమిటీ తెలిపారు. గురువారం వెదురుపాకలో నిర్మాణ కమిటీ మాట్లాడుతూ తెల్లవారుజామున ఉత్తరాషాడ నక్షత్ర మిథున లగ్నంలో చిన్న వీరవెంకట సత్యనారాయణరెడ్డి, విజయలక్ష్మి దంపతుల చేతుల మీదుగా భూమిపూజ చేసి ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

నేడు విజయదుర్గా పీఠంలో శ్రావణ శుక్రవారం పూజలు

రాయవరం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): వెదురుపాక విజయదుర్గా పీఠంలో ఈనెల 8న శ్రావణ శుక్రవారం పూజలు నిర్వహించనున్నట్లు పీఠం అడ్మినిస్ట్రేటర్ వీవీ బాపిరాజు తెలిపారు. గురువారం వెదురుపాకలో ఆయన మాట్లాడుతూ వేకువజామున అమ్మవారికి వివిధ రకాల ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించిన అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి దర్శనానికి అనుమతించనున్నట్టు వారు తెలిపారు. విజయదుర్గా అమ్మవారికి మహిళలతో సామూహిక శ్రీచక్ర కుంకుమార్చనలు, లక్ష్మీ అష్టోత్తరాలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేస్తామన్నారు. ఈ పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని వారు కోరారు.

కోనసీమ జిల్లా అదనపు కోర్టు పీపీగా సునీల్



ఆలమూరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం జిల్లా అదనపు కోర్టు, సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఆలమూరు గ్రామానికి చెందిన న్యాయమూర్తి కె.సునీల్‌కుమార్ నియమితులయ్యారు. జిల్లా కోర్టు పీపీగా నియమితులైన ఆయన్ను మండలానికి చెందిన పలువురు కూటమి నాయకులు అభినందించారు.

డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

ద్రాక్షారామ, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం మండలం హసన్‌బాదలో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు గురువారం శంకుస్థాపన చేశారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచేందుకు రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ ఎంపీ ల్యాడ్స్ నిధులు కేటాయించినట్లు సర్పంచ్ తెలిపారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

రావులపాలెం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రావులపాలెం సీఐ శేఖర్‌బాబు అన్నారు. జిల్లా ఎస్పీ పి.కృష్ణారావు ఆదేశాల మేరకు కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్ పర్యవేక్షణలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సీఐ శేఖర్‌బాబు మాట్లాడుతూ ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కి సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ జి.చంటి, ప్రిన్సిపాల్ ఎస్వీ సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం ఎంఈవో -2 బాధ్యతల స్వీకరణ

కపిలేశ్వరపురం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : కపిలేశ్వరపురం మండల ఎంఈవో - 2 గా కె.విజయ్‌కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. జీహెచ్‌ఎం జడ్పీహెచ్‌ఎస్ మాచర ప్లస్ టు పాఠశాల నుంచి వచ్చిన ఆయన ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎంఈవో కె.తాతారావు సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, ఎంఈవో, యూటీఎఫ్ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు, ఆఫీస్ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో యూటీఎఫ్ సంఘం అధ్యక్షులు జె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఐ.సూరిబాబు, జిల్లా కౌన్సిలర్ ఎస్. సత్యనారాయణమూర్తి, మాచర హైస్కూల్ ఉపాధ్యాయులు ఎన్. వెంకట్, ఉపాధ్యాయ, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించని దుకాణాలు సీజ్

మండపేట, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): మండపేట మున్సిపల్ పరిధిలోగల ఆయా దుకాణదారులు కొంతకాలం నుంచి అద్దెలు చెల్లించని దుకాణాలపై మున్సిపల్, రెవెన్యూశాఖ ఉద్యోగులు గురువారం దాడులు జరిపి ఆయా దుకాణాలను సీజ్ చేశారు. అద్దెలు చెల్లించకుంటే సీజ్ తీయబోమని అధికారులు స్పష్టం చేశారు.





మండపేట కేపీ రోడ్డులో దుకాణాల వద్ద నెలకొన్న రద్దీ. పక్క చిత్రంలో కె.గంగవరం సెంటర్‌లో పూలు, పండ్లు విక్రయిస్తున్న వ్యాపారులు

మార్కెట్‌లకు శ్రావణ శోభ

కె.గంగవరం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): రేపు వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని గురువారం ఆయా మార్కెట్లలో శ్రావణ శోభ సంతరించుకుంది. శుక్రవారం పూజ కోసం ప్రజలు ఆయా దుకాణాల వద్ద సందడి చేశారు. చామంతి పూజలు కిలో రూ.650 వరకూ ధర పలకడం విశేషం. కలువపువ్వు ఒక్కటి రూ.60 లకు విక్రయించారు. ధరలు ఆకాశాన్నంటడంతో ప్రజలు బెంబేలెత్తారు.

మండపేట, (ఆంధ్రజ్యోతి): మండపేట మార్కెట్‌కు గురువారం శ్రావణశోభ కనిపించింది. కేపీ రోడ్డులో పూజా సామగ్రి విక్రయాలతో సందడి నెలకొంది. పూజా సామగ్రి ధరలు పెరిగిపోవడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. తామరపువ్వు ఒకటి రూ.100కి విక్రయించి పలువురు వ్యాపారులు సొమ్ము చేసుకున్నారు. కొబ్బరికాయ ఒకటి రూ.30 వరకు పలకగా, అరటిపండ్లు డజను రూ.120 వరకు విక్రయించారు. పండ్లు, పువ్వుల ధరలు పెరిగిపోవడంతో కొనుగోలుదారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. పత్రి ధరలు కూడా ఆకాశాన్నంటాయి. మరోవైపు ఆయా బంగారం దుకాణాల్లో లక్ష్మీదేవి రూపుల కొనుగోలుదారులతో ఆయా దుకాణలు కిటకిటలాడాయి.





రాయవరం మండలం చెల్లూరులో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ. పక్క చిత్రంలో ఆలమూరు మండలం చొప్పెల్ల వద్ద తల్లిపాల వారోత్సవాల ర్యాలీ దృశ్యం

తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

రాయవరం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని చెల్లూరు గ్రామంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐసీడీఎస్ చెల్లూరు సెక్టారు సూపర్‌వైజర్ బి.ఈశ్వరి మాట్లాడుతూ తల్లిపాలతో బిడ్డకు వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందన్నారు. అనంతరం తల్లిపాల ప్రాముఖ్యత వివరిస్తూ గ్రామంలో అంగన్‌వాడీలు, సూపర్‌వైజర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఆలమూరు, (ఆంధ్రజ్యోతి): తల్లిపాలను అందించడం ద్వారా బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కొత్తపేట డివిజన్ అడిషనల్ వైద్యాధికారిని ఎం.సుమలత అన్నారు. మండలంలో చొప్పెల్ల, పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల ముగింపు ర్యాలీలు నిర్వహించారు. ఆయా ర్యాలీల్లో డాక్టర్ సుమలత పాల్గొన్నారు. అనంతరం ఆయా పీహెచ్‌సీల పరిధిలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల ర్యాలీని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో ఎంఎస్ఎన్ రెడ్డి, ఎంపీహెచ్‌ఈవో కె.జ్యోతికుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ ఏవీవీ రాజా, బి.సూర్యనారాయణ, సూపర్‌వైజర్లు ఎం.శ్రీనివాసరావు, పి.శివప్రసాద్, ఆర్.బాలామణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు నాగలక్ష్మి, అరుంధతి, వరలక్ష్మి పాల్గొన్నారు.

కె.గంగవరం, (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోటిపల్లి గ్రామంలో గురువారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులకు, బాలింతలకు తల్లిపాల విశిష్టత తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనురాధ, అంగన్‌వాడీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



కె.గంగవరం మండలం కోటిపల్లిలో తల్లిపాల విశిష్టత వివరిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనురాధ



ప్రతిభ చూపిన దివ్యాంగ క్రీడాకారులను అభినందిస్తున్న మంత్రి సుభాష్

దివ్యాంగ జాతీయ క్రీడాకారులకు మంత్రి సుభాష్ అభినందన

ద్రాక్షారామ, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): జాతీయ క్రీడల్లో ప్రతిభ చూపిన దివ్యాంగ క్రీడాకారులను గురువారం మంత్రి సుభాష్ అభినందించారు. కాజులూరుకు చెందిన కొల్లు సత్యదుర్గా ప్రొలరాజు ప్రత్యేక ఒలింపిక్ జాతీయ స్థాయి బోసిగేమ్‌లో ద్వితీయస్థానం వ్యక్తిగత విభాగంలో తృతీయస్థానం సాధించారు. వాలీబాల్ పోటీలో పెమ్మనబోయిన జీవన్‌కుమార్ తృతీయస్థానం సాధించారు. వీరిని ఆదివారపుపేటలో జరిగిన కార్యక్రమంలో మంత్రి అభినందించారు. వీరికి ప్రత్యేక శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుడు జయప్రకాష్‌రెడ్డిని మంత్రి అభినందించారు.



కపిలేశ్వరపురంలో భోజన పథకాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో తాతారావు

మధ్యాహ్న భోజన నిర్వహణ సక్రమంగా జరగాలి

కపిలేశ్వరపురం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో నిర్వహించే మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా జరగాలని ఎంఈవో కె.తాతారావు నిర్వాహకులకు సూచించారు. గురువారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వంటకాలను ఆయన పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. పాఠశాలలో 312 విద్యార్థులకు 238 మందికి భోజనం అందించినట్లు పాఠశాల హెచ్‌ఎం వంగా శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయ సిబ్బంది, భోజన పథకం నిర్వాహకులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యాసనస్థాయి పరిశీలన

రావులపాలెం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చదవడం, రాయడం, గణితం నేర్పించడం లక్ష్యంగా నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలు తీరును పలువురు పరిశీలించారు. ఈ సందర్భంగా గైట్ కళాశాల అధ్యాపకులు కె.సత్యప్రకాశ్‌రెడ్డి రావులపాలెంలోని ఆయా పాఠశాలలను సందర్శించి పాఠశాలలో విద్యార్థుల అభ్యాసన స్థాయిని పరిశీలించారు.

వైసీపీ వర్గీయుల చర్యలు హేయం



టీడీపీ జిల్లా అధ్యక్షురాలు అనంతకుమారి

కొత్తపేట, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): తిరుమలలో భూమన కరుణాకరరెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో జరిగిన దాడి కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దౌర్జన్యం మాత్రమే కాదని ఇది దళిత సమాజాన్ని లక్ష్యంగా చేసుకుని వైసీపీ నాయకత్వం చేస్తున్న దమనకాండ అని టీడీపీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి అన్నారు. తిరుపతిలో భూమన కరుణాకరరెడ్డి కుమారుడు అభినయరెడ్డి కార్యాలయంలో వైసీపీ రౌడీలు ఒక దళిత యువకుడ్ని బంధించి స్పృహ కోల్పోయే వరకూ కొట్టిన ఘటనను ఆమె ఖండించారు. తిరుమలను అపవిత్రం చేయడమే కాకుండా ఇటువంటి రౌడీయిజం, తిరుపతి ప్రజల మనోభావాలను దెబ్బతీసిందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని కూటమి ప్రభుత్వం వదలిపెట్టదన్నారు. ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని బాధిత దళిత యువకుడికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆమె అన్నారు.

పేర్రాజు పంతులు ట్రస్టుకు ధర్మకర్తల మండలి నియామకం

రామచంద్రపురం(ద్రాక్షారామ), ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కృత్తివెంటి పేర్రాజు పంతులు ఎడ్యుకేషన్ ట్రస్టుకు ధర్మకర్తల మండలి నియమిస్తూ దేవదాయశాఖ కమిషనర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ధర్మకర్తల మండలి సభ్యులుగా సలాది వెంకటప్ప నాయుడు, మార్ని సుబ్బారావు, కొండపల్లి చిరంజీవి రవికుమార్, బాలాంత్రపు లక్ష్మీ సరస్వతి, శిరిగినీడి దుర్గా ప్రసాద్, అంపోలు వరలక్ష్మీ, నరాల సురేష్, బండి సత్యవాణి, ముచ్చుమిల్లి సుజాతలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

చైర్మన్‌గా నాయుడు మాస్టారు: కృత్తివెంటి పేర్రాజు పంతులు ఎడ్యుకేషనల్ ట్రస్టు ధర్మకర్తల మండలి చైర్మన్‌గా సలాది వెంకటప్పనాయుడు అలియాస్ నాయుడు మాస్టారు ఎన్నిక కానున్నారు. నాయుడు మాస్టారును చైర్మన్‌గా మంత్రి సుభాష్ ముందుగానే ఖరారు చేశారు. ఆయన ఎన్నిక లాంఛనం కానుంది. ట్రస్టు బోర్డు సభ్యులుగా నియమితులైన వారిని పట్టణ ప్రముఖులు అభినందించారు.

నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ నూరుశాతం పూర్తి చేయాలి

కపిలేశ్వరపురం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): నులిపురుగుల నిర్మూలనలో భాగంగా ఈనెల 12న ఆల్బెండజోల్ మాత్రలు వేస్తారని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎంపీహెచ్‌ఈవో మల్లిఖార్జునుడు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నులిపురుగుల నిర్మూలనపై నిర్వహించిన లైను డిపార్ట్‌మెంట్ సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 12న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. సమావేశంలో ఎంఈవో తాతారావు, స్థానిక హైస్కూల్ హెచ్‌ఎం శ్రీనివాసరావు, సిద్దార్థ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ పరమేశ్వరరావు, ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం ఎస్. సత్యనారాయణమూర్తి, హెచ్‌ఎస్ నానిబాబు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నులిపురుగు దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

ఆలమూరు, (ఆంధ్రజ్యోతి): ఈనెల 12న నులిపురుగు నివారణ దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో ఎ.రాజు పోస్టర్‌ను ఆవిష్కరించారు. మండలంలోని చొప్పెల్ల, పెదపళ్ల పీహెచ్‌సీల పరిధిలోని ఆయా గ్రామాల్లో వైద్యాధికారులు ఎస్.లక్ష్మీస్నేహలత, డి.సాయికిషోర్ అధ్వర్యంలో 12న నులిపురుగు నివారణ మందుల పంపిణీలో భాగంగా పోస్టర్‌ను విడుదల చేశారు. ఏడాది నుంచి 18 ఏళ్లలోపు చిన్నారులందరికీ ఆల్‌బెండజోల్ మాత్రలను అందించి దీన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో రాజు సూచించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో మోహర్‌ప్రకాష్, ఎంఈవో బి.అప్పాజీ, హెచ్‌ఈవో ఏవీవీ.రాజా, సూపర్‌వైజర్ ముద్రగడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

ఆలమూరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): బడుగువానిలంకలో ఉమెన్ డెవలప్‌మెంట్ ట్రస్టు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని టీడీపీ మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు ప్రారంభించారు. వైద్య శిబిరంలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉమెన్ డెవలప్‌మెంట్ ట్రస్టు చైర్‌పర్సన్ ఆలమూరు జూనియర్ సివిల్ కోర్టు ఏజీపీ విద్యా ప్రసన్న, రాజమండ్రి శ్రీకర్ మల్టీస్పెషాల్టీ ఆసుపత్రి, గౌతమి నేత్రాలయం, డాక్టర్ మెహన్స్ డయాబెటిస్, రమా దంత వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. పలు విభాగాల వైద్యులు పరీక్షలు చేసి మందులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ దూలం వెంకటలక్ష్మి, కూటమి నాయకులు పాలూరి గోవిందరాజు, దూలం రాంబాబు, ఈదల రాంబాబు, మానేపల్లి శ్రీనివాస్, కేతా రాంబాబు, ముప్పిరి వెర్రియ్య, నెల్లి చిన్న తదితరులు పాల్గొన్నారు.

చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

కొత్తపేట, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ఉద్యోగంలో చేసిన సేవలే తగిన గుర్తింపునిస్తాయని అవిడి సర్పంచ్ రెడ్డి చంటి పేర్కొన్నారు. గురువారం అవిడి పంచాయతీ సచివాలయ సిబ్బంది బదిలీ అయిన సందర్భాన్ని పురస్కరించుకుని వారికి సర్పంచ్ చంటి ఆధ్వర్యంలో దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు దూళి సూరిబాబు, పల్లి దీలిప్‌కుమార్, కార్యదర్శి సుంకర రెడ్డినాయుడు, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.